

- తరలివచ్చిన ప్రజలు,అభిమానులు
- సీఎంకు రహదారులకు ఇరువైపుల పుష్పాలతో అపూర్వస్వాగతం
- మెడికల్ కాలేజ్, సమీకృత కలెక్టరేట్,డీపీఓ, ఇంటిగ్రేటెడ్‌మార్కెట్, బీఆర్ఎస్‌జిల్లా కార్యాలయాలను ప్రారంభించిన సీఎం
- సీఎం ప్రసంగంలో హోరెత్తిన నినాదాలు
- బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత జోష్

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
1
యాదాద్రిభువనగిరి
సోమవారం 21 ఆగస్టు 2023

బహుమతులు ప్రదానం

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీలరాధమ్మ నరసయ్య జ్ఞాపకార్థంగా నీల మురళి ఇటీవల పదవ తరగతి చదివి మొదటి ర్యాంకు వచ్చిన వారికి 1 11 6, ద్వితీయ బహుమతిగా 10 16 విద్యా కమిటీ చైర్మెన్ రాజబోయిన కొండల్ ఆదివారం బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ ,రవీందర్ ,బలరాం, రామ్ రెడ్డి ,రాజు ,మురళి, శ్రీనివాస్, మధుసూదన్, రాములు, రఘుపతి రెడ్డి, మల్లారెడ్డి ,అనంతరెడ్డి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

పేటంతా గులాబిమయం



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రగతి నివేదన సభకు పెద్దఎత్తున ప్రజలు తరలిరావడంతో గ్రాండ్ సక్సెస్ అయ్యింది.సభకు 2 లక్షలమందికి పైగా ప్రజలు తరలి రాగా , అత్యధికంగా జిల్లా కేంద్రంగా ఉన్న సూర్యాపేట నియోజక వర్గం నుండే లక్షా 50వేల మందికి పైగా తరలివచ్చారు. అడుగడుగునా పుష్పాలతో స్వాగతం పలికిన పట్టణ ప్రజల అభిమానానికి కేసీఆర్ ముగ్ధులయ్యారు. సీఎం ప్రసంగం ప్రజలను కట్టిపడేసింది.సీఎం ప్రసంగిస్తున్న సమయంలో అభిమానంతో పెద్దఎత్తున ప్రజలు నినాదాలు చేశారు. పంచాయతీలు, మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి మాట్లాడుతున్నంత సేపు ప్రజలు ఎంతో శ్రద్ధగా విన్నారు. రైతంగానికి రుణ మాఫీ చేసిన తర్వాత సీఎం పాల్గొంటున్న తొలి సభ కావడం తో అభిమాన నేత ను చూడటానికి, ఆయన మాటలు వినడానికి రైతు సోదరులు ఇంటిల్లిపాది కుటుంబసమేతంగా తరలివచ్చారు.సభ సక్సెస్ అవ్వడంతో జిల్లా ప్రజాప్రతినిధులను సీఎం అభినందించారు. నాలుగు రోజులుగా వర్షం పడుతున్నప్పటికీ సభను విజయవంతం చేసేందుకు మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు చేసిన కృషికి ప్రకృతి తలవంచింది.20 కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు గులాబీతోరణాలను ఏర్పాటు చేశారు. ఇసుక వేస్తే రాలనంతగా కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలివచ్చారు. సభా ప్రాంగణం పూర్తి స్థాయిలో నిండిపోవడంతో ప్రజలు రోడ్లపై





నిల్చుండి సీఎం ప్రసంగాన్ని విన్నారు.

అభివృద్ధి పథకాలను ప్రారంభించిన సీఎం...

ప్రజలకు పాలనను మరింతగా చేరువ చేసేందుకు నూతన జిల్లాలను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదే రీతిన నూతన పాలనా సౌధాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు.అనంతరం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న సీఎం మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం కావడమే ఒక చరిత్ర అన్నారు.సూర్యాపేట చక్కగా అభివృద్ధి చెందిందన్న సీఎం రూ.100 కోట్లతో పరిపాలన భవనాలు ప్రారంభించుకున్న సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి, శాసన సభ్యులు, జిల్లా ప్రజలకు అభినందనలు తెలిపారు.ప్రపంచంలోనే మానవభివృద్ధిలో రాష్ట్రం గొప్ప స్థానంలో ఉండడం గర్వకారణం అన్నారు.ఇంత అద్భుత కలెక్టరేట్లు, పోలీస్ భవనాలు ఎక్కడా లేవు కనపడవన్నారు.కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఇంతలా లేవన్నారు.అందరి భాగస్వామ్యంతోనే ఇంతటి ప్రగతి సాధ్యమైందన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు, సాంఘిక అసమానతలు పోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజలంతా సంతోషంగా జీవించే స్థితికి రావాలి అన్నారు. దేశంలో తలసరి ఆదాయంలో తెలంగాణ స్టేట్ టాప్ ప్లేస్‌లో ఉందన్నారు. అభివృద్ధికి గీటురాయిగా పరిగణించే తలసరి విద్యుత్ వినియోగంలో సైతం తెలంగాణ రాష్ట్రమే నెంబర్‌వన్‌గా ఉందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు అద్భుతంగా ఉందన్నారు.ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగుల కృషితో దేశంలోనే తెలంగాణ స్టేట్ నెంబర్‌వన్‌గా ఉందన్నారు.అభివృద్ధి ఇంకా జరుగాల్సి ఉందన్న ముఖ్యమంత్రి, దానిని కొనసాగించడానికి ఉద్యోగులు మరింతగా శ్రమించాలని పిలుపునిచ్చారు.ఇప్పటికే ఎక్స లెన్స్ దశకు చేరుకున్నామన్న సీఎం ఇంతటితో ఆగిపోవద్దన్నారు.నెక్స్ట్ లెన్స్ కోసం ప్రయత్నం చేయాలని ఉద్యోగుల కు పిలుపునిచ్చారు.ఇవాళ రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా బతుకుతున్నారన్న సీఎం దేశంలో ఎక్కడలేని విధంగా జిల్లాకు మెడికల్ కాలేజీ తీసుకొచ్చామని తెలిపారు.ఫ్లోరోసిస్‌తో సతమతమైన నల్లగొండ జిల్లా , రాష్ట్రాన్ని జీరో ఫ్లోరోసిస్ స్టేట్‌గా తెలంగాణ నిలిచిందన్నారు. ఇందులో [illegible]



సత్యనారాయణ లాంటి ఎందరో పోరాటం ఉన్నదని కొనియాడారు.ప్రారంభోత్సవంలో మంత్రులు నిరంజన్‌రెడ్డి, మహమూద్ అలీ, ప్రశాంత్‌రెడ్డి, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ అంజన్‌కుమార్, ఎమ్మెల్యేలు కిషోర్‌కుమార్, మల్లయ్యయాదవ్, సైదిరెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్‌నారాయణగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్‌రెడ్డి గింత హుషారు అనుకోలేదు
రైతురుణ మాఫీ అమలులో అగ్రగణ్యులు
ముఖ్యమంత్రి కేసీఆర్

మంత్రి జగదీశ్‌రెడ్డి కొన్ని కోర్కెలు ముందు పెట్టిండు. కోరికలు ముందు పెట్టినప్పుడు జగదీశ్‌రెడ్డి గింత హుషారని నేను అనుకోలేదు. మనకు అన్ని ఇచ్చింద్రు. సూర్యాపేట జిల్లా కూడా ఇచ్చింద్రు. అన్ని అయి పోయాయి.సభకు మీరు వచ్చిపోతే చాలు,ఏమి అడగను అని అక్కడ చెప్పిండు.అంతకు ముందు ఏమి చెప్పిండు.మొన్న మంత్రి వర్గ సమావేశం జరుగుతుంటే మనం ఇచ్చిన మాట ఏనాడు కుడా తప్పలేదు.కచ్చితంగా రుణమాఫీ చేయాలని వాదించిన మంత్రులతో అగ్రగణ్యులు మన జగదీశ్‌రెడ్డి.జగదీశ్‌రెడ్డి గారి కథ ఎట్లా ఉందంటే ఇంటికి వచ్చిన చుట్టం పోతా ఉంటే చలి అన్నం ఉంది తింటావా అంటే చలి అన్నం తింటా ఉడక అన్నం అయిన దాకా తింటా అన్న చందంగా ఉంది అంటూ సూర్యాపేటలో నేడు జరిగిన ప్రగతి నివేదన సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ చమత్కరించారు.

మోడల్ మార్కెట్ ను ప్రారంభించిన సీఎం

సూర్యాపేటకలెక్టరేట్ : సూర్యాపేట పట్టణంలోని సమీకృత వెజ్,నాన్ వెజ్ మోడల్ మార్కెట్, రూ.30.18 కోట్ల వ్యయంతో జర్మన్ టెక్నాలజీ అత్యాధునిక వసతులతో కూడిన మోడల్ మార్కెట్‌ను ఆదివారం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ వారి యొక్క అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు,అనంతరం మార్కెట్ వ్యాపారుల కోసం ఏర్పాటుచేసిన ప్రత్యేక కౌంటర్ల వద్దకు వెళ్లి సంభాషించారు.సూర్యాపేటకు చెందిన గోపగాని నీలమ్మ, జాటోత్ జ్యోతి, ఎస్.కె ఇక్బాల్, బొగ్గు నాగమణి, తదితర కూరగాయల అమ్మకందారులు (స్ట్రీట్ వెండర్స్)తో మాట్లాడారు.ఈ సందర్భంగా వారు (వ్యాపారులు) మాట్లాడుతూ ఇన్ని రోజులు రోడ్లపై కూరగాయలు అమ్ముకుంటూ అనేక ఇబ్బందులకు గురయ్యామని ఇప్పుడు ఒకే చోట కూరగాయలు అమ్ముకోవడానికి చక్కని అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి,ఆర్ అండ్ బీ మినిస్టర్ ప్రశాంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, ఎంపీ లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, డైరెక్టర్ లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

ఆ సూర్యాపేట పట్టణంలోని రూ.156 కోట్లతో నిర్మించిన మెడికల్ కళాశాల భవనం, రూ. 38.50 కోట్లతో నిర్మించిన డీపీఓ భవనం, రూ. 30.18 కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేట్ మార్కెట్ భవనం, అలాగే రూ.64.94 కోట్లతో నిర్మించిన నూతన కలెక్టరేట్ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్‌రావుకు ఎస్.వి.డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు మధ్యాహ్నం 2.35 ని.లకు చేరుకున్నారు.హెలిప్యాడ్ లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి,జెడ్.పి. చైర్ పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్, రాజ్య సభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర లతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ అంజనికుమార్, కలెక్టర్ యస్.వెంకట్రావు, ఎస్పీ రాజేంద్రప్రసాద్, ఉన్నతాధికారులు, శాసన మండలి సభ్యులు ఎంసీ.కోటిరెడ్డి, ఉమ్మడి నల్గొండ శాసన సభ్యులు భూపాల్‌రెడ్డి, రమవత్ రవీంద్ర నాయక్, చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్ రెడ్డి, నోముల భాస్కర్ రావు, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , నోముల భగత్, గాదరి కిషోర్‌కుమార్, బొల్లం మల్లయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పి.అన్నపూర్ణ వివిధ కార్పొరేషన్ చైర్మెన్ సీఎంకు ఘనంగా స్వాగతం పలకడంతో పాటు పుష్పగుచ్ఛాలు అందచేశారు.





దశాబ్ద కాలంలో 60 ఏండ్ల అభివృద్ధి

- దేశానికే అన్నం పెట్టే ప్రాంతంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా!
- రెండు మినీ ట్యాన్క్‌బండ్‌ల నిర్మాణం,పట్టణంలో బోటింగ్ ఏర్పాటు

ముఖ్యమంత్రి కేసీఆర్ చలువే : మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోనీ రాష్ట్ర ప్రభుత్వం 60 ఏండ్లలో చెయ్యాల్సిన అభివృద్ధిని కేవలం ఆరేండ్లలోనే చేశారని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొన్న ప్రగతి నివేదన సభలో మంత్రి ప్రారంభోపన్యాసం చేశారు.2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలుపుకున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దనని అందుకు ఆయనకు సూర్యాపేట జిల్లా రుణపడి ఉంటుందన్నారు.సూర్యాపేటను జిల్లాగా ఏర్పాటు చేయడమే కాకుండా అద్భుతమైన భవనాలు నిర్మించి పాలనను ప్రజలకు పాలనను చేరువ చేసిన ఘనత ముమ్మాటికి ముఖ్యమంత్రిదేనన్నారు.కాకతీయుల కాలం నుండి నిజాంపాలన చివరి వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా పాడి పంటలతో సస్యశ్యామలంగా ఉండేదన్నారు.కాంగ్రెస్ హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కలపడంతో సమైక్య పాలనలో 60ఏండ్లు వెనక్కు పోయిందన్నారు.వారు చేసిన పాపాలతో అన్నం పెట్టే రైతు ఆత్మహత్యలకు పాల్పడ్డారని మండిపడ్డారు. వారి నిర్వాకంతోటే భూగర్భ జలాలు అడుగంటడంతో బయటకు వచ్చిన ఫ్లోరిన్ భూతం ఉమ్మడి నల్లగొండ జిల్లాలో లక్షలాది మందిని కబళించిందని ఆరోపించారు. అంతేగాకుండా చేనేత కార్మికులు ఆకలిచావులు, ఆత్మహత్యలకు పాల్పడుతుంటే తట్టుకోలేక ఉద్యమ కాలంలోనే జోలె పట్టి వసూలు చేసిన మొత్తాలతో నేతన్నలను ఆదుకున్న మహానేత కేసీఆర్ అని కొనియాడారు.సూర్యాపేట, తుంగతుర్తి,హుజూర్‌నగర్, మునుగోడు వంటి ప్రాంతాలలో జరిగిన రాజకీయ ఘర్షణలతో రక్తసిక్తం అయ్యాయని చెప్పారు. అటువంటి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇప్పుడు యావత్ భారత దేశానికే అన్నం పెట్టే ప్రాంతంగా ఎదిగిందన్నారు.అందుకు స్వరాష్ట్రంలో సూపరిపాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలే కారణమన్నారు.సూర్యాపేట ప్రాంతం ఐదు దశాబ్దాలుగా పోచంపాడు జలాల కోసం నిరీక్షించి ఆశలు వదులుకున్నారన్నారు. దివంగత కమ్యూనిస్టు నేత భీమిరెడ్డి నర్సింహారెడ్డి పోరాడి పోరాడి నిస్సయాయులయ్యారని తెలిపారు.అటువంటి తరుణంలో ఏర్పడ్డ తెలంగాణా రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన మూడేండ్లలో ప్రపంచమే ఆశ్చర్యం చెందేలా కాళేశ్వరం పూర్తి చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యపేటను సస్యశ్యామలం చేశారన్నారు.కాళేశ్వరం జలాలతో మొట్ట మొదట లబ్ధిపొందింది సూర్యాపేట జిల్లాయేనన్నారు. ఆ జలాలు పారుతున్నందునే నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి ఉన్న సూర్యపేట జిల్లా వరుసగా నాలుగేండ్ల నుండి 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేసే స్థాయికి చేరిందన్నారు. రైతాంగానికి ఆత్మవిశ్వాసం కలిపించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మించిన నేత మరొకరు ఉండరన్నారు.దశాబ్దాల తరబడి సమైక్య పాలనలో సూర్యాపేట పట్టణ ప్రజలు తాగుతున్న మూసి మురికి నీటినుండి విముక్తి చేసి మిషన్ భగీరథతో సురక్షితమైన తాగునీరందుతుందంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ మహిమనేనన్నారు.ఒక ప్రాంతంద్రయినేజీ నీరు మరో ప్రాంతానికి తాగునీరెలా అవుతుందంటూ సమైక్య పాలనలో జలసాధన ఉద్యమ కారుడు దుశ్చర్ల సత్యనారాయణ నెత్తినోరు పెట్టి మొత్తుకున్న ఉదంతాన్ని ఆయన యాది చేశారు.అటువంటి మూసి మురికిని మూడేండ్లలో వదిలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టణ ప్రజలపై తనకున్న అవిభాజ్యమైన ప్రేమను చాటుకున్నారన్నారు. తెలంగాణా ఉద్యమ సమయంలో తెలంగాణా వస్తుందా అంటూ నొసలు చిట్లించిన వారే ఇప్పుడు నోర్లు వెళ్ళ బెడుతున్నారన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదాలతోటే ఈ రోజు సూర్యాపేట జిల్లా ప్రజలు ఇంతటి అభివృద్ధి ఫలాలు అందుకుంటున్నారన్నారు. జిల్లాగా సూర్యాపేటను ఏర్పాటు చేయడమే కాకుండా జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి సామాన్యుడికి అధునాతన వైద్యం అందుబాటులో ఉండేలా చేసింది ముఖ్యమంత్రి కేసీఆరేనన్నారు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్,సమీకృత ప్రభుత్వా కార్యాలయాల భవన సముదాయాలు, పోలీస్ కార్యాలయ భవనాలు నిర్మాణాలతో సూర్యాపేట నాడు ఎట్లా ఉండే నేడు ఎట్లా మారింది అందుకు అధినేత అందించిన తోడ్పాటు కారణమన్నారు.పట్టణంలో మురికి కుపాలుగా మారిన రహదారులను కొత్తగా నిర్మించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రెండు మినీట్యాంక్‌బండ్‌లను నిర్మించడంతో పాటు సద్దుల చేరువులో బోటింగ్ తో పట్టణ ప్రజలకు ఆహ్లాదం అందుతుంది అంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సహకారంతోటే అని ఆయన స్పష్టం చేశారు. అంతే గాకుండా హిందు,ముస్లిం,క్రైస్తవుల కోసం నిర్మించిన శ్మశాన వాటికలు ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన సహకారంతోటే అన్నారు. దానికి తోడు జిల్లా కేంద్రంగా రూపాంతరం చెందిన సూర్యాపేట పట్టణ సుందరీకరణతో పాటు పట్టణంలోనీ 14 పార్కుల అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోనీ తెలంగాణ రాష్ట్రంలోనేనన్నారు.







సూర్యాపేట జిల్లాకు సీఎం కేసీఆర్ వరాలు

- ఒక్కో మున్సిపాలిటీకి రూ.25 కోట్లు
- సూర్యాపేటకు రూ.50 కోట్లు మంజూరు

నవతెలంగాణ-సూర్యాపేట

సూర్యాపేట జిల్లాకు సీఎం కేసీఆర్ వరాల జల్లు కురిపించారు.సూర్యాపేటలోని 475 గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం రూ.10 లక్షల చొప్పున సీఎం నిధుల నుంచి మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు.ఆదివారం సూర్యాపేటలో నిర్వహించిన ప్రగతి నివేదన సభకు సీఎం కేసీఆర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 4 మున్సిపాలిటీ (కోదాడ, హుజూర్‌నగర్, తిరుమలగిరి, నేరేడుచర్ల)లకు రూ.25 కోట్ల చొప్పున మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఇక సూర్యాపేట మున్సిపాలిటీకి ప్రత్యేకంగా రూ.50 కోట్లు మంజూరు చేస్తామని ప్రకటించారు.జిల్లాలో 475 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, వాటి అభివృద్ధి కోసం డబ్బులు కావాలని మంత్రులు, ఎమ్మెల్యేలు డబ్బులు అడిగింద్రు.వాళ్ల కోరిక, ప్రజల కోరిక మన్నించి ప్రతి గ్రామ పంచాయతీకి రూ.10 లక్షల చొప్పున సీఎం నిధుల నుంచి మంజూరు చేస్తున్నానని తెలిపారు.సూర్యాపేటకు కళాభారతి కావాలని మంత్రి జగదీశ్‌రెడ్డి కోరారని, రూ.25కోట్లతో కళాభారతిని మంజూరు చేస్తున్నానని ప్రకటించారు. కలెక్టరేట్, ఎస్పీ ఆఫీసుకు దీటుగా కళాభారతిని నిర్మించాలని మంత్రి జగదీశ్ రెడ్డికి సూచించారు.సూర్యాపేట కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి వెళ్తుండగా చూస్తే వందలాది కొత్త బిల్డింగ్‌లు వచ్చినయ్. సూర్యాపేట అభివృద్ధిని కండ్లారా చూడాలని మొత్తం నాలుగు మూలలు తిరిగానన్నారు. అభివృద్ధిలో సూర్యాపేట దూసుకెళు ...ందన్నారు. సూర్యాపేట పట్టణం మరింత అభివృద్ధి చెందాలని.. కొత్త రోడ్లు కావాలని మంత్రి కోరారు. ఆ కోరిక మేరకు మిగతా 4 మున్సిపాలిటీలకు రూ.25 కోట్ల చొప్పున , సూర్యాపేటకు ప్రత్యేకంగా రూ.50కోట్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు.మహిళా పాలిటెక్నిక్ కాలేజీ కావాలని కూడా మంత్రి అడిగారని.. దాన్ని కూడా మంజూరు చేస్తామన్నారు.స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు కూడా వెంటనే జీవో రిలీజ్ చేస్తామని తెలిపారు. మంత్రి జగదీశ్‌రెడ్డి అడిగినట్లు ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ కూడా మంజూరు చేయాలని ఆ శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డికి సూచించారు.

డాక్యుమెంట్ పోయినది..

యాదగిరిగుట్టకు చెందిన నక్కల నాగరాజుకు సంబంధించిన డాక్యుమెంట్ నెంబర్ 8632/2018 మరియు 46444/2021 నంబర్ గల నా డాక్యుమెంట్ పాత ఇంటి నుండి కొత్త ఇంటికి వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయినది. పై డాక్యుమెంట్స్ దొరికినవారు సెల్ ఫోన్ నంబర్ 6281973462 కు సంప్రదించగలరు.

'బీసీ బంధ్ బీఆర్ఎస్ నాయకులకే'

నవతెలంగాణ-చండూరు

బీసీ బంధు పథకం కేవలం బీఆర్ఎస్ నాయకులకు వర్తిస్తుందని బీసీ సెల్ చండూర్ మున్సిపల్ అధ్యక్షులు గండూరి నరసింహ ముదిరాజ్ విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అరత కలిగిన లబ్దిదారులకు లక్ష రూపాయల సాయం అందజేయాలన్నారు. పార్టీలకతీతంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క లబ్దిదారునికి లక్ష రూపాయల సాయం అందించాలన్నారు. లేని పక్షంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు ఎండి. రఫీ, చండూర్ మున్సిపల్ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్, చండూరు మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇరిగి శంకర్, దేవా,వర్కాల యాదయ్య ఇరిగి శీను ఎర్రజెల్ల నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆరవ తరగతి ప్రవేశ దరఖాస్తుల గడువు పెంపు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం చలకుర్తి క్యాంపులో ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి 2023-24 ప్రవేశ పరీక్షకు అప్లై చేసుకునే తేదీని ఈ నెల 25 వరకు పొడగించినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ స్వర్ణలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జవహర్ నవోదయ చలకుర్తి విద్యాలయ, చలకుర్తి క్యాంప్, నల్లగొండ జిల్లాలో ఎంపిక పరీక్ష 2023 కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ జరుగుచున్నదని తెలిపారు. https://navodaya.gov.in, https:cbseitms.roil.gov.in/nvsఈ వెబ్ సైట్‌ను ద్వారా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చుని పేర్కొన్నారు.

విప్లవాల ఖిల్లా.. నల్లగొండ జిల్లా..!

రాజకీయ మలుపుల ముఖ చిత్రం..!

- నాడు కమ్యూనిస్టుల ఎర్రకోట..
- మధ్యలో కాంగ్రెస్ పార్టీకి కంచుకోట..
- నేడు బీఆర్ఎస్ గులాబీ కోట..!!
- ఈ సారి ఎవరిదో..?

నవతెలంగాణ -పెద్దవూర

ఆరు దశాబ్దాల ఎన్నికల రాజకీయ చరిత్రలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆదిలో కమ్యూనిస్టుల ఖిల్లాగా, అనంతరం కాంగ్రెస్ కంచుకోటగా నిలిచి.. ప్రస్తుతం మొత్తం 12 అసెంబ్లీ స్థానాల్లోనూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ప్రాతినిధ్యంతో గులాబీ కోటగా మారిన వైనం.. జిల్లా ప్రజల రాజకీయ చైతన్యానికి, కాలానుగుణంగా మారుతూ వస్తున్న ప్రజా తీర్పునకు నిదర్శనంగా నిలిచింది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గతంలో జరిగిన నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ పిదవ ప్రస్తుతం సూర్యాపేట, భువనగిరి, నల్లగొండ, మునుగోడు, కోదాడ, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, ఆలేరు, తుంగతుర్తి (ఎస్సీ), నకిరేకల్ (ఎస్సీ), దేవరకొండ (ఎస్టీ) నియోజకవర్గాలున్నాయి.

నిజాంపై అద్వితీయ పోరాటం

నిజాం రాజు నిరంకుశ పాలనపై సాగించిన చారిత్రక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో జిల్లాలో పునాదులేసుకున్న కమ్యూనిస్టులు 1952, 1957 ఎన్నికల్లో పీడీఎఫ్ పార్టీ పేరుతో జిల్లాలోని అన్ని స్థానాల్లో ఘన విజయాలు సాధించారు. తొలి సార్వత్రిక ఎన్నికల్లో కమ్యూనిస్టు నేత రావి నారాయణరెడ్డి ఆనాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ కంటే అత్యధిక మెజారిటీతో నల్లగొండ పార్లమెంటు స్థానంలో గెలవడంతో పాటు, భువనగిరి శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. 1957 ఎన్నికల్లో చిన్న కొండూరు (ప్రస్తుతం మునుగోడు నియోజకవర్గం)లో కాంగ్రెస్ నుండి కొండా లక్ష్మణ్ బాపూజీ మాత్రమే విజయం సాధించారు. 1962 ఎన్నికల్లో తొమ్మిది స్థానాల్లో సీపీఐ, మూడు స్థానాలలో కాంగ్రెస్ విజయం సాధించాయి.

కాంగ్రెస్ హవా మొదలు

1967 ఎన్నికల్లో కాంగ్రెస్ బలం ఆ పార్టీకి చెందిన స్వతంత్ర అభ్యర్థితో కలిపి తొమ్మిది స్థానాలకు పెరగగా, 1964లో సీపీఐ నుండి వేరుపడిన సీపీఐ(ఎం) మూడు స్థానాల్లో గెలుపొందింది. సీపీఐకి ఈ ఎన్నికల్లో తొలిసారిగా జిల్లా నుండి ప్రాతినిధ్యం దక్కలేదు. 1972 ఎన్నికల్లో కాంగ్రెస్ తొమ్మిది స్థానాల్లో, కాంగ్రెస్ రెబల్స్ రెండు స్థానాల్లో, సీపీఐకి ఒక స్థానంలో విజయాలు దక్కాయి. 1978 ఎన్నికల్లో కాంగ్రెస్ ఎనిమిది, సీపీఐ(ఎం) మూడు, జనతా పార్టీ ఒక స్థానంలో విజయం సాధించాయి.



టీడీపీ ప్రభంజనం ఆరంభం

అప్పటిదాకా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్, కమ్యూనిస్టుల మధ్య ప్రతి ఎన్నికల్లోను నువ్వా నేనా అన్నట్లు ఎన్నికల పోరు సాగేది. 1983 ఎన్నికల్లో టీడీపీ ఆవిర్భావంతో రాష్ట్ర రాజకీయాల్లో వచ్చిన మార్పుల క్రమంలో జిల్లాలో త్రిముఖ పోటీలకు తెరలేచింది. అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఐదు స్థానాలు, టీడీపీ నాలుగు, సీపీఐ(ఎం) రెండు, ఇండిపెండెంట్ (కాంగ్రెస్ రెబల్) ఒక స్థానంలో విజయం సాధించాయి. టీడీపీ ఆవిర్భావం పిదప ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వామపక్షాలు కాంగ్రెస్, టీడీపీలతో పోటీపడే స్థాయి నుండి తగ్గి, ఆ రెండింటిలో ఏదో ఒక పార్టీతో మిత్రపక్షంగా ఉండటం మొదలైంది. 1985 ఎన్నికల్లో మూడు చోట్ల పోటీ చేసిన ఎన్టీఆర్ నల్లగొండ అసెంబ్లీ స్థానం నుండి గెలిచారు. ఈ ఎన్నికల్లో ఆయన ప్రభంజనంతో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒకే స్థానానికి పరిమితమైంది. టీడీపీ ఆరు స్థానాల్లో, మిత్రపక్షాలు సీపీఐ మూడు, సీపీఐ(ఎం) రెండు స్థానాలు దక్కించుకున్నాయి. 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ మూడు, టీడీపీ నాలుగు, సీపీఐ మూడు, సీపీఐ(ఎం) ఒకటి, ఇండిపెండెంట్ (టీడీపీ రెబల్) ఒక స్థానంలో గెలిచారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ముగ్గురు ముఖ్యమంత్రుల మార్పు, అవినీతి ఆరోపణలతో ప్రజా వ్యతిరేకత మూటగట్టుకుంది.

పుంజుకున్న కాంగ్రెస్

1994 ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్ అనూహ్యంగా ఒక్క స్థానం కూడా గెలవకపోవడం సంచలనం రేపింది. తుంగతుర్తిలో కూడా దామోదర్ రెడ్డి మాత్రమే ఇండిపెండెంట్గా విజయం సాధించగా, ఐదు స్థానాల్లో టీడీపీ, మూడు చోట్ల సీపీఐ, మరో మూడు స్థానాలలో సీపీఐ(ఎం) గెలుపొందాయి. రాష్ట్రంలో తిరిగి ఎన్టీఆర్ సారథ్యంలో టీడీపీ అధికారంలోకి వచ్చింది. టీడీపీలో చంద్రబాబు తిరుగుబాటు పిదవ వచ్చిన 1999 ఎన్నికల్లో రాష్ట్రంలో టీడీపీ అధికారం నిలబెట్టుకున్నప్పటికీ, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ మళ్లీ బలం పుంజుకొని తొమ్మిది స్థానాల్లో గెలిచింది. టీడీపీ రెండు, సీపీఐ(ఎం) ఒక స్థానం గెలుపొందాయి.

ఖాతా తెరిచిన గులాబీ పార్టీ

2004 ఎన్నికల్లో రాష్ట్రంలో వైయస్సార్ సారథ్యంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగా, జిల్లాలో కాంగ్రెస్ ఆరు, మిత్రపక్షం సిపిఐ రెండు, సీపీఐ(ఎం) రెండు స్థానాలు గెలువగా, టీడీపీ ఒక స్థానం గెలిచాయి. కాంగ్రెస్ మద్దతుతో ఈ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) తొలిసారిగా ఆలేరు స్థానంలో విజయం సాధించి జిల్లా నుండి అసెంబ్లీ స్థానాల విజయాల ఖాతా తెరిచింది. అప్పట్లో రాష్ట్ర సాధన ఉద్యమంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేల రాజీనామాతో జరిగిన ఆలేరు ఉప ఎన్నికల్లోను టిఆర్ఎస్ గెలుపొందడం విశేషం. 2009లో ఒంటరిగా పోటీ చేసిన కాంగ్రెస్ ఆరు, మహాకూటమిగా జట్టు కట్టిన టిడిపి నాలుగు, సిపిఐ, సిపిఐ(ఎం)లు చెరొక స్థానం గెలవగా, ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ తమ ఏకైక ఆలేరు సిట్టింగ్ స్థానం కోల్పోయింది. తెలంగాణ సెంటిమెంట్‌లో కొట్టుకుపోయిన టిడిపి, టిఆర్ఎస్ దాటికి కాంగ్రెస్, కామ్రేడ్ల సీట్ల గల్లంతు అయ్యాయి.

తెలంగాణ ఏర్పాటు తరువాత

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పిదప జరిగిన 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ ఐదు, టిఆర్ఎస్ ఆరు స్థానాల్లో, కాంగ్రెస్ మిత్రపక్షం సిపిఐ ఒక స్థానంలో గెలుపొందాయి. ఈ ఎన్నికల్లో టిడిపి ఒక్క స్థానం కూడా గెలవలేకపోవడంతో ఆ పార్టీ ఆవిర్భావం నుండి మూడు దశాబ్దాల అనంతరం జిల్లా నుండి అసెంబ్లీకి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ప్రభావం.. రాష్ట్ర విభజనపై టిడిపి పార్టీ రెండు కళ్ల సిద్ధాంతంతో తెలంగాణలో ప్రజాదరణ కోల్పోయి జిల్లాలో నామా మాత్రమైంది.ఇదే ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి గెలిచిన మిర్యాలగూడ ఎమ్మెల్యే ఎన్.భాస్కరరావు, దేవరకొండ సీపీఐ ఎమ్మెల్యే ఆర్.రవీంద్రకుమార్‌లు టీఆర్ఎస్‌లో చేరిపోయారు. దీంతో జిల్లాలో సీపీఐ సైతం అసెంబ్లీలో ప్రాతినిధ్యం కోల్పోయింది. అదే సమయంలో తెలంగాణ సాధించిన పార్టీగా బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పుంజుకోవడంతో జిల్లా రాజకీయాల్లో కాంగ్రెస్, టీఆర్ఎస్‌ల మధ్య ముఖాముఖి పోటీ మొదలైంది.

ఓడిపోయినా ఉద్దండులు

2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మూడు స్థానాల్లో, టీఆర్ఎస్ తొమ్మిది స్థానాలలో గెలుపొందాయి. ఎన్నికల్లో కాంగ్రెస్ ఉద్దండ నేతలు జానారెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆర్.దామోదర్‌రెడ్డిలు ఓడిపోయారు. గెలిచిన నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య టీఆర్ఎస్‌లో చేరిపోయారు. నల్లగొండ ఎంపీగా గెలిచిన ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ స్థానానికి రాజీనామా చేయడంతో వచ్చిన ఉప ఎన్నికల్లో ఆయన సతీమణి పద్మావతి ఓడిపోగా, టీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి విజయం సాధించారు.

ఉప ఎన్నికలో..

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల నరసింహయ్య ఆకస్మిక మృతితో వచ్చిన ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం తిరిగి నిలబెట్టుకుంది. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ సిట్టింగ్ స్థానం టీఆర్ఎస్ పార్టీకి కోల్పోవడంతో జిల్లాలో ప్రస్తుతం మొత్తం 12 స్థానాల్లోనూ టీఆర్ఎస్(బిఆర్ఎస్) ఎమ్మెల్యేలే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా మొదట కమ్యూనిస్టుల ఖిల్లాగా, తర్వాత కాంగ్రెస్ కంచుకోటగా కొనసాగి, ఇప్పుడు గులాబీ కోటగా మారిపోయినట్లయింది. ఆరు దశాబ్దాల కాలంలో జిల్లా రాజకీయాలను శాసించిన కమ్యూనిస్టులకు, కాంగ్రెస్, టీడీపీలకు ప్రస్తుతం జిల్లా నుండి శాసనసభకు ప్రాతినిధ్యం లేకుండా పోవడం గమనార్హం. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి బలం పుంజుకోవడానికి కాంగ్రెస్ సీనీయర్లు జానారెడ్డి, దామోదర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డిలు తీవ్రంగానే శ్రమిస్తున్నారు. పొత్తుల ఎత్తులతో మళ్లీ అసెంబ్లీలో అడుగు పెట్టేందుకు వామపక్షాలు కొడవళ్లకు పదును పెడుతున్నాయి. గులాబీ కోటలో ఒక్క సీటు కూడా చేజార్చుకోవద్దన్న లక్ష్యంతో బీఆర్ఎస్ పార్టీ పట్టుదలగా సాగుతుంది.

సైకిల్ యాత్ర ప్రారంభం

నవతెలంగాణ-నకిరేకల్



సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ సీఎం కేసీఆర్ మూడో సారి సీఎం కావాలని, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మూడోసారి విజయం సాధించాలని కోరుతూ మండలంలోని చందంపల్లి గ్రామానికి చెందిన పాలడుగు యేసయ్య చేపట్టిన సైకిల్ యాత్రను ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమవత్ రవీంద్రకుమార్, నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లబోత భాస్కర్‌రావు, జడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఏఐసీసీ పెద్దలను కలిసిన యువజన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-దేవరకొండ



హైదరాబాద్ గాంధీ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్య పరిశీలకురాలు మాజీ కేంద్ర మంత్రి దీప దాస్ మున్సి, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరిలను యూవజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం కలిశారు. దేవరకొండ నియోజకవర్గ రాజకీయాలపై చర్చించి, యూవజన కాంగ్రెస్ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, ప్రతాప్‌నగర్ సర్పంచ్ జరుప్ల లక్ష్మి, దేవరకొండ నియోజకవర్గ ఉపాధ్యక్షురాలు, మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి, మధు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు న్యాయం చేయాలని వినతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలు మధ్య ఉన్న విభేదాలను పరిష్కారం చేసి విద్యార్థులకు తగు న్యాయం చేయాలని పాఠశాల పూర్వ విద్యార్థి నారబోయిన శ్రీనివాసులు నల్లగొండ జిల్లా విద్యాధికారికి శనివారం వినతి పత్రం ఇచ్చారు. ఈ పాఠశాలలో 250 మంది పేద, మధ్యతరగతి చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇద్దరు ఇంగ్లీష్ ఉపాధ్యాయులలో ఒకరిని డిప్యూటేషన్‌పై వనిపాకలకు పంపడంతో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. కావున డిప్యూటేషన్ రద్దుచేసి తిరిగి యథా విధంగా కొనసాగించాలని విద్యార్థులు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి జోక్యం చేసుకొని పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు తగు న్యాయం చేయాలని పలువురు పూర్వ విద్యార్థులు కోరుతున్నారు.

కళాసారధి అంజన్న వర్థంతి

నవతెలంగాణ-నాంపల్లి



ప్రజానాట్యమండలి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమ కళావేత్త కారుపోతుల అంజన్న 28వ వర్థంతి సభను నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించారు. ఈ సభలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పాల్గొని మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో చదువు లేక చదువు రాక ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు సాక్షరత ఉద్యమాన్ని పల్లె సుద్దుల పాటల ద్వారా ప్రజలకు వెలుగులు పంచిన కళాకారుడు అంజన్న అని ఆయన సేవలను కొనియాడారు. అంజన్న వారసులుగా కళాకారులు ప్రజానాట్యమండలి యువతీ యువకులు ముందు కొనసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లెటి హరికృష్ణ, అబ్బనబోయిన వెంకటయ్య, స్వామి, యాదగిరి, సాయి రాంబాబు కోటేష్, టిల్లు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో పాలకులు విఫలం

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్

నవతెలంగాణ-వేములపల్లి



విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎఫ్ఐ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాలకు, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలకు, గురుకుల పాఠశాలలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచుతున్నామని హామీ ఇచ్చి మర్చిపోయారన్నారు. పేద విద్యార్థుల కడుపులు నింపాలంటే తక్షణమే సీఎం మెస్ చార్జీలు పెంచిన జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయాలని, రాష్ట్రంలో వున్న గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. విద్యారంగం సమస్యలు పరిష్కారించక పోతే గత పాలకులకు పట్టిన గతే పడుతుందన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నేడు చేపట్టే చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కొర్ర సైదా నాయక్, మండల కార్యదర్శి సంపత్, గిరీష్, శివ, సుశాంత్‌రెడ్డి, గోపి, సంజీవ, రవివర్మ, సాయి, శేఖర్, అభి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కమిటీ ఎన్నుకున్నారు.

గిరిజన మహిళలపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్ వద్ద గిరిజన మహిళపై దాడి చేసి హింసించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం మహిళా జిల్లా కార్యదర్శి బంటు కవితయాదవ్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్‌నాయక్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కేఎల్ఎన్ జూనియర్ కాలేజి బాలికలతో కలసి ర్యాలీ నిర్వహించారు. తన కూతురి వివాహం కోసం బంధువుల వద్ద నుండి డబ్బులు తీసుకవెళ్తుండగా దొంగ నెపం మోపి రాత్రంతా స్టేషన్‌లో ఉంచి విపరీతంగా కొట్టారని చెప్పారు. సభ్య సమాజం తలదించేవిధంగా వ్యవహరించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ హనుమంతరెడ్డి, కిరణ్, వసంత తదితరులు పాల్గొన్నారు.



సీఎంను కలిసిన జిల్లా శంకర్

నవ తెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ జిల్లా శంకర్ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం సూర్యాపేట జిల్లాలో ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభలో పాల్గొన్న ముఖ్యమంత్రిని కలిసిన శంకర్ విద్యార్థులకు ఉపకార వేతనాలు, మేస్ చార్జీలు పెంచడం, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు



కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-నకిరేకల్

కేసీఆర్ హటావో తెలంగాణ బచావో కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ ఆధ్వర్యంలో నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదు, ఆరు వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే పథకాలను ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చనగాని యాదగిరి, బొంబాయి శ్రీను, ఒంటెపాక కిరణ్, వంగూరి రాంప్రసాద్, నంద్యాల నరసింహారెడ్డి, ఇరుగు రవి, నల్లగొండ మహేష్, రమాకాంత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా విద్యా వ్యవస్థ

- అక్రమ డిప్యూటేషన్‌తో పాఠశాల మూత
- ఇష్టం వచ్చినచోట పనిచేస్తున్న ఉపాధ్యాయులు
- పాఠశాలలపై పర్యవేక్షణ కరువు

నవతెలంగాణ-నాంపల్లి

పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించి భావి భారత దేశం కోసం ప్రతిభావంతులైన, ఉత్తమ పౌరులను తయారు చేయవలసిన ఉపాధ్యాయులు వారి స్వార్థానికి పనిచేయడం, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల పాఠశాల మూత పడటమే కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా విద్యార్థులు ఇబ్బందులు పడుతూ పక్క గ్రామాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితిని కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం విద్యాశాఖ అధికారులు సృష్టించారు. నాంపల్లి మండలంలో ఇటీవల ఉపాధ్యాయ వ్యవస్థలో నెలకొన్న పరిస్థితులను చూసి ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తూ విద్యా వ్యవస్థను చక్కదిద్దాల్సిన జిల్లా, మండల అధికారులు వారి ఇష్టానుసారం మౌఖిక ఆదేశాలతో ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తూ విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న అధికారులను, వారి పనితీరును అసహ్యించుకునే పరిస్థితి ఏర్పడింది. నాంపల్లి మండలంలో గట్ల మల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో 7 తరగతులో 62 మంది విద్యార్థులు ఆరుగురు ఉపాధ్యాయులు ఉండగా ఒక ఉపాధ్యాయురాలు జూలై మాసంలో మెడికల్ లీవ్‌లో వెళ్లారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఒక ఉపాధ్యాయురాలను అదే కాంప్లెక్స్ పరిధిలోని పసునూరు గ్రామ ప్రాథమిక పాఠశాలకు డిప్యూటేషన్‌పై వెళ్లాల్సిందిగా మండల విద్యాధికారి ఆదేశించారు. కానీ ఆ ఉపాధ్యాయురాలు మండల విద్యాధికారికి, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా జూలై 24 నుండి వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లి విధులు నిర్వహిస్తున్నారని నాంపల్లి మండలంలో గత కొన్ని రోజులుగా ఒక ఉపాధ్యాయ సంఘం పలుమార్లు పత్రికల ద్వారా ఉపాధ్యాయురాలును తిరిగి పాఠశాలకు రప్పించాలని కోరడం, మండల విద్యాధికారికి వినతి పత్రాలు అందజేశారు. సమాచారం లేకుండా వెళ్లిన ఉపాధ్యాయురాలుకు ప్రతిరోకు గైర్హాజరు వేయడం జరుగుతుందని, పాఠశాలలో ప్రస్తుతం నలుగురు టీచర్లు మాత్రమే ఉండడంతో విద్యార్థులకు పాఠాలు బోధించడంలో ఇబ్బందులు అవుతున్నాయని అక్రమ డిప్యూటేషన్‌పై వెళ్లిన టీచర్‌ను తిరిగి గట్ల మల్లెపల్లి పాఠశాలకు రప్పించాలని ప్రధానోపాధ్యాయురాలు కోరుతున్నారు. అదేవిధంగా రేవల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలోని ఇద్దరు ఉపాధ్యాయులు ఒకేసారి సెలవుపై వెళ్లడంతో అక్కడ ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం కోసం పగిడిపల్లి ప్రాథమిక పాఠశాలలో తక్కువగా విద్యార్థులు ఉన్నారని కారణం చూపిస్తూ ఆ విద్యార్థులను




ముష్టిపల్లి పాఠశాలలో చేర్చి అక్కడ ఉన్న ఉపాధ్యాయుడిని రేవల్లి పాఠశాలకు మార్చారు. కేవలం రేవల్లి పాఠశాల ఉపాధ్యాయులకు సెలవు ఇవ్వడం కోసమే పాఠశాల పగిడిపల్లి పాఠశాలను మూసివేశారని, విద్యార్థులు రెండు కిలోమీటర్లు నడిచి వెళ్లి వస్తు ఇబ్బందులు పడుతున్నారని పలువురు గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పగిడిపల్లిని నూతన గ్రామ పంచాయతీగా కూడా ఏర్పాటు చేయడానికి సిద్ధం అయిందని, ప్రాథమిక పాఠశాల కూడా లేని గ్రామపంచాయతీ పగిడిపల్లి అవుతుందని చెబుతున్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక కార్యక్రమాలను చేపట్టి ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులను రప్పించే ప్రయత్నం చేస్తుంటే కొంతమంది ఉపాధ్యాయులు మాత్రం వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఇష్టానుసారంగా సెలవులు తీసుకుంటూ.. ఇష్టం వచ్చిన చోట విధులు నిర్వహిస్తూ, పట్టణ ప్రాంతాలలో నివాసం ఉంటూ ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరు అవుతున్నారా, లేదా అనే పర్యవేక్షణ కూడా కొరబడింది. కొందరు ఉపాధ్యాయులు విధులకు హాజరు కాకపోయినా కాంప్లెక్స్ హెచ్ఎం మాత్రం విధులకు హాజరు అయ్యారని చెబుతున్నారంటే వారి పర్యవేక్షణ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. కొందరు కేవలం జీతం కోసం మాత్రమే పనిచేస్తున్నట్లుగా ఉన్నదని, కొందరు ఉపాధ్యాయులు, అధికారులు వారి నిర్లక్ష్యం కారణంగా గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలు మూత పడటానికి కారణం అవుతున్నారని సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఒక్క మండలానికి మాత్రమే మండల విద్యాధికారి బాధ్యతలు నిర్వహిస్తే ప్రతిరోజు కొన్ని పాఠశాలలపై పర్యవేక్షణ చేయగలరని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేసే అవకాశం ఉంటుంది. కానీ నాంపల్లి మండల విద్యాధికారి నాంపల్లితో పాటుగా చండూరు, మర్రిగూడ, చింతపల్లి, నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్‌తో కలిపి ఐదు మండలాలకు విద్యాధికారిగా వ్యవహరిస్తూ ఉండడంతో పాఠశాలలపై ఆయన పర్యవేక్షణ కొరబడినట్లుగా స్పష్టం అవుతున్నది. నాంపల్లి ఎంఈఓకు ఉన్న అదనపు మండలాల బాధ్యతలను తొలగించి నాంపల్లి మండలంలోని పాఠశాలను అభివృద్ధి పథంలో నడిపించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

డీఈఓ మౌఖిక ఆదేశాల ప్రకారమే పంపించాం

ఎంఈఓ గురువారావు

ఉపాధ్యాయురాలు ఎలాంటి సమాచారం లేకుండా వేరే మండలానికి వెళ్లి విధులు నిర్వర్తించడంపై, పగిడిపల్లి ప్రాథమిక పాఠశాల మూసివేతపై మండల విద్యాధికారి గురువారావును వివరణ కోరగా గట్ల మల్లేపల్లి ఉపాధ్యాయురాలు వేములపల్లి మండలం వెళ్లి విధులు నిర్వహిస్తున్న విషయం తనకు తెలియదని తొలుత చెప్పినప్పటికీ తరువాత సర్దుబాటులో భాగంగా జిల్లా విద్యాశాఖ అధికారి మౌఖిక ఆదేశాల మేరకు పంపించడం జరిగిందని తెలిపారు. పగిడిపల్లి పాఠశాలలో విద్యార్థులు తక్కువగా ఉండటం వల్ల పాఠశాలను మూసి వేసినట్టు, మండలంలో పదిమంది విద్యార్థుల కన్నా తక్కువగా ఉన్న పాఠశాలలను కూడా మూసివేస్తున్నట్టుగా తెలిపారు.

ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి
నవతెలంగాణ-హుజూర్‌నగర్
ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్‌పాషా అన్నారు.12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని అర్హులైన ముస్లిములందరికీ తెల్లరేషన్ కార్డులు ఉన్నవారందరికీ 100 శాతం సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలన్నారు.ముస్లిం మైనార్టీ విద్యార్థుల పాఠశాలలో కళాశాలలకు పక్కా భవనాలను నిర్మించాలన్నారు.అసెంబ్లీలో ముస్లిం మైనార్టీలకు 12 అసెంబ్లీ స్థానాలను కేటాయించాలన్నారు.గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు.


నవతెలంగాణ
సూర్యాపేట
3
సోమవారం 21 ఆగస్టు 2023

ఆర్యవైశ్య అఫీషియల్ సెండ్ ప్రొఫెషనల్ జాయింట్ కార్యదర్శిగా పృథ్వీకుమార్
నవతెలంగాణ-హుజూర్‌నగర్
ఆర్యవైశ్య అఫీషియల్ సెండ్ ప్రొఫెషనల్ ముక్క పృథ్వీకుమార్‌ను నియమించినట్లు ఆ సంఘం అధ్యక్షుడు ఉప్పల సంపత్‌కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పృథ్వీకుమార్ అతి తక్కువ కాలంలోనే ఆర్యవైశ్య కమ్యూనిటీలోనూ, ఇతర సామాజిక వర్గాల్లోనూ, సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు.



కారుపోతుల అంజన్న ఆశయసాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట
ప్రజా కళాకారులు, కారిపోతుల అంజన్న ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి కోరారు.ఆదివారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన అంజన 28వ వర్థంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ప్రజానాట్యమండలి నిర్వహించిన అక్షర కళాయాత్రలో 5000 మంది కళాకారులను తయారుచేసి రాష్ట్రవ్యాప్తంగా కళా ప్రదర్శనలు నిర్వహించిన ప్రజాకళాకారులు కారు పోతుల అంజన్న అని కొనియాడారు.అప్పటి తెలుగు రాష్ట్రాలలోనే కాక ఇతర రాష్ట్రాలలో కళాప్రదర్శనలు ఇచ్చారని గుర్తు



చేశారు.ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న మాట్లాడుతూ తన ఆటాపాట ద్వారా ప్రజలను చైతన్యపరిచిన గొప్ప కళాకారుడు అంజన్న అన్నారు.ఆయన జీవితాన్ని నేటి కళాకారులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం అంజన్న చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లిసైదులు, ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ పట్నం జిల్లా కార్యదర్శి జిల్లాపల్లి నర్సింహారావు,జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయినరవి, సీఐటీయూ జిల్లా నాయకులు మేకనబోయిన శేఖర్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పోలేపాక శ్రీను, యాతాకుల ప్రవీణ్, నాయకులు చిన్నపంగ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు చేతి సంచులు వాడండి
నవతెలంగాణ-నేరేడుచర్ల
పర్యావరణ పరిరక్షణ కోసం చేదు సంచులు వాడాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రెడ్డి అన్నారు.నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం పర్యావరణ పరిరక్షణకై అవగాహన కార్యక్రమంలో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో చేతి సంచులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్‌సీ ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, లయన్ ఎంజేఎఫ్ కట్ట శ్రీనివాస్‌రెడ్డి, లయన్ సభ్యులు లాయర్ విశ్వనాథం పాల్గొన్నారు.



బోడమైసయ్య ప్రథమ వర్ధంతి
నవతెలంగాణ-తిరుమలగిరి
బోడ మైసయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా తొమ్మిదవ వార్డు నందాపురం ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటుచేసిన విగ్రహాన్ని తిరుమలగిరి మున్సిపాల్ వైస్ చైర్మెన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో 9వ వార్డు కౌన్సిలర్ కన్నెబోయిన రేణుకలక్ష్మయ్య, రైతు కోఆర్డినేటర్ కన్నెబోయిన సోమల్లు, విగ్రహదాత దర్శనాల సుష్మ స్వేరో, లోడే ఐలయ్య, ఎర్ర నర్సయ్య, మణికొండ సోమయ్య, కొమ్ము నర్సయ్య, జైభీమ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వామపక్ష, ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేయడం తగదు
నవతెలంగాణ-సూర్యాపేట
రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా పర్యటన సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, వామపక్ష నాయకులను, ప్రజాసంఘాల నాయకులను తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ పార్టీ జిల్లా కమిటీగా తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొఆన్నరు.ఈ అరెస్టులను ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, మేధావులు ఖండించాలని పిలుపునిచ్చారు.

కారుపోతుల అంజన్న 28వ వర్ధంతి
నవతెలంగాణ-తిరుమలగిరి
తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో ఆదివారం ప్రజాకళాకారుడు,ప్రజానాట్యమండలి ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు కారుపోతుల అంజన్న 28వ వర్ధంతిని అంజన్న అభిమాన సంఘం ఆధ్వర్యంలో బండెల అబ్రహం అధ్యక్షతన పాత బస్టాండ్‌లోని ఆయన స్తూపం వద్ద నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కడెం లింగయ్య మాట్లాడారు.అంజన్న గ్రామంలో జరుగుతున్న అరాచకాలు, అవినీతిపై దొరలు, భాగస్వాముల పెత్తందారీ వ్యవస్థపై పోరాటం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు, మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య రాంపెల్లి వెంకటయ్య, సోమయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎర్ర యాదగిరి, కాంగ్రెస్ తాటిపాముల గ్రామశాఖ అధ్యక్షులు నాయిని కృష్ణయాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకీ సజన్‌కుమార్, ఎన్ఎస్‌యూఐ జిల్లా జనరల్ సెక్రెటరీ సర్దార్ రాజన్న,కోలా రమేష్,ఎర్ర అశోక్, కాంగ్రెస్ నాయకులు బిసు భయ్యాలు, కారుపోతుల (డాబా)వెంకటయ్య, ఇట్టవెని ఐలయ్య,ఇట్టవేని సోమ నరసయ్య, కడవ నరసయ్య, పులిమామిడి అంజి,కోడిదల రాజు, చెరుకు యాకస్వామి, కామిండ్ల మహేష్ , కోల సురేష్ ,కారుపోతుల మహేష్ ,రాంపెల్లి నవీన్, బండెల సుధీర్ ,బేతు ప్రవీణ్, కారుపోతుల సంతోష్, పెద్ది రామకృష్ణ, సీపీఐ నాయకులు పాక వల్లరాజ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



అదేవిధంగా సామాజిక తెలంగాణ మహాసభ ఆధ్వర్యంలో కొత్తగట్టు మల్లయ్య అధ్యక్షతన తాటిపాముల పాత బస్టాండ్‌లోని ఆయన స్తూపం వద్ద ఉన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈకార్యక్రమంలో ప్రజానాట్యమండలి మాజి జిల్లా నాయకులు కొత్తగట్టు లలిత, చంద్రనారాయణ, కాంగ్రెస్ తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షుడు నాయిని కృష్ణ యాదవ్, ప్రజానాట్యమండలి మాజీ జిల్లా నాయకులు కోల అవిలయ్య, కోడిదల చిన్న మల్లయ్య,రాంపేల్లి వెంకటయ్య,బోయపెల్లి వెంకటయ్య,ముబ్బుల్ ,ఎర్ర సోమయ్య, కోల పుల్లయ్య,తాటిపాముల చింతయ్య, రేగుల డబ్బా వెంకటయ్య,ఎర్ర భాష,ఎన్ ఎస్ యు ఐ జిల్లా జనరల్ సెక్రటరీ సర్దార్ రాజన్న,తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష నాయకుల ముందస్తు అరెస్టు
నవతెలంగాణ-చివ్వెంల
ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సూర్యాపేటలో ఉన్నందున ప్రతిపక్ష పార్టీల నాయకులను, ప్రజాసంఘాల నాయకులను ఆదివారం ముందస్తుగా అరెస్టు చేసి చివ్వెంలపోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం ప్రతిపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీల నాయకులను ముందస్తు అరెస్టు చేయడంప్రజాస్వామికమన్నారు.ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయే అవకాశం కూడా ప్రభుత్వాలు కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. అరెస్టయిన వారిలో కాంగ్రెస్ నాయకులు నంద్యాల నరేష్‌రెడ్డి,బీజేపీ మండల ప్రధానకార్యదర్శి బిట్టు నాగరాజు, తెలంగాణ జన సమితి మండలాధ్యక్షుడు



చిలుకూరులో...

సుమన్‌నాయక్,సీపీఐ మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎల్క నర్సిరెడ్డి, వేముల చిన్నచందు, గిరిజన నాయకులు నాగేందర్, గుంజవీరన్న, రవి, రాజు ఉన్నారు.

తిరుమలగిరి : సీఎం కేసీఆర్ సూర్యాపేట ప్రగతి నివేదన సభ సందర్భంగా తిరుమలగిరి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకుల్ని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.అరెస్టును ఆ పార్టీ మండలఅధ్యక్షులు ఎలిసోజునరేష్



చివ్వెంలలో...

ఖండించారు.అరెస్టయిన వారిలో పట్టణ అధ్యక్షులు పేరాల వీరేశ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, ధరావత్ జుమ్మిలాల్ ఉన్నారు.

చిలుకూరు: ప్రభుత్వం ముందస్తుగా అరెస్టులు చేయడం అన్యాయమని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు బంధం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొన్ని కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసి అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నందున సభకు నిరసన వ్యక్తం చేయడానికి వెళుతున్నందున ముందస్తుగా చిలుకూరు మండల పోలీసులు అరెస్టు చేయడం అన్యాయమన్నారు.అరెస్టయిన వారిలో వికలాంగుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేశ్, గ్రామపంచాయతీ అవుట్సోర్సింగ్ వర్కర్స్ మండల అధ్యక్షులు కట్టెకోల శ్రీను, చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవుట్‌సోర్సింగ్ ఏఎన్ఎంలు నూకపంగు భూలక్ష్మీ ఉన్నారు.

పెన్‌పహాడ్ : సీఎం కేసీఆర్ పర్యటన అడ్డుకోవాలని టీపీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి పిలుపు ఇవ్వడంతో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో నాయకులు సామ సురేందర్‌రెడ్డి, మామిడి శ్రీను, సురభి వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, బలరాంనాయక్, వెంకన్న, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

సీఎం సభకు భారీగా తరలివెళ్లిన నాయకులు, ప్రజలు



పెన్‌పహాడ్‌లో...

నవతెలంగాణ-పెన్‌పహాడ్
సీఎం కేసీఆర్ సభకు మంత్రి జగదీశ్‌రెడ్డి పిలుపు మేరకు మండలంలోని ప్రతి గ్రామం నుండి ఆ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో ప్రజలు భారీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని దోసపహాడ్ గ్రామం నుండి 100 బైకులు, 35 ట్రాక్టర్లు, 12 ఆటోలలో ప్రజలు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగరిసుధాకర్, ఎంపీటీసీ గద్దల నాగరాజు, ఉపసర్పంచ్ కొండేటి రాంబాబు, పీఏసీఎస్ డైరెక్టర్ మేకల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు ఎల్లాంల జగన్, రాము, వెంకన్న, నాగయ్య, మల్లేష్, సత్యనారాయణ, రవి, వెంకటాచారి, నాగేష్, యాదగిరి, విద్యాసాగర్, వేణు, వెంకటాచారి, సత్యనారాయణ, విజయ్ కుమార్,ఖాశీం, శంకర్‌ల్గొన్నారు.

తిరుమలగిరి : ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఆదేశానుసారం సూర్యాపేటలో జరిగే ప్రగతి నివేదనసభకు బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి అధ్యక్షతన తిరుమలగిరి మున్సిపాలిటీ 14వార్డు మహేశ్వరం సందీప్ జైరామ్‌నేత ఆధ్వర్యంలో భారీ ఎత్తున బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేనిస్రవంతిసతీష్‌కుమార్,బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కందుకూరు లక్ష్మయ్య, కౌన్సిలర్ బత్తుల శ్రీను, నాయకులు బర్ల వెంకన్న, కందుకూరి రోశయ్య మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండలంలోని పలువురు నాయకులు ప్రగతినివేదనసభకు తరలివెళ్లారు.తరలిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్‌గౌడ్, ఎంపీపీ మన్నెరేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, సర్పంచులు,ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నూతనకల్: మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని అన్ని గ్రామాల బీఆర్ఎస్ నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.తరలి వెళ్లిన వారిలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ వైస్ ఎంపీపీ జాక్కి పరమేష్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బిక్కీ బుచ్చయ్యగౌడ్, వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు పందాల సైదిరెడ్డి, చురకంటి చంద్రారెడ్డి పన్నాల మల్లారెడ్డి గార్డుల లింగరాజు తాడురి సైదులు ఉన్నారు.



తిరుమలగిరిలో...



యువత రాజకీయాల్లో రాణించాలి
నవతెలంగాణ-కోదాదరూరల్
ఉన్నత విద్యాలభ్యసించి, స్వశక్తితో పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి అడుగుపెట్టిన యువ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ రాబోయే రోజుల్లో రాజకీయాల్లో రాణించి మరెన్నో పదవులు చేపట్టాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, నాయకులు శశిధర్‌రెడ్డి,ఎర్నేని వెంకటరత్నం బాబులు , మహబూబ్ జానీ లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో వనపర్తి లక్ష్మీనారాయణ నివాసంలో జరిగిన ఆయన జన్మదిన వేడుకల్లో వారు పాల్గొని కేక్ కట్ చేసి లక్ష్మీనారాయణకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవ కోసం ఉన్నత స్థానంలో ఉన్న వాటిని వదిలివేసి కోదాడ మున్సిపాలిటీ చైర్మన్ గా తన ధర్మపత్నిని గెలిపించి వెనకుండి కోదాడ పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్న వనపర్తి లక్ష్మీనారాయణ అభినందనీయులు అన్నారు.బి.ఆర్.ఎస్ పార్టీలో రాజకీయంగా ఎదగాలని, బిఆర్ఎస్ పార్టీ యువతకు తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. శిరీష లక్ష్మీనారాయణ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో, జడ్పిటిసి ఉమా శ్రీనివాస్ రెడ్డి ,బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, కౌన్సిలర్లు పెండెం వెంకటేశ్వర్లు గుండప్పునేని పద్మ మధుసూదన్ కైలా స్వామి నాయక్ సామినేని ప్రమీల రమేష్ మైనార్టీ నాయకులు సయ్యద్ బషీరుద్దీన్, ఆలీ ,తదితరులు పాల్గొన్నారు.

రివాల్యూయేషన్‌లో పెరిగిన ఉత్తీర్ణతా శాతం
నవతెలంగాణ-చింతపల్లి
చింతపల్లి మండలంలోని పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన పాల వ్యాపారం చేసే రైతు పడకంటి మదర్ కుమారుడు పడకంటి సిద్ధార్థగౌడ్ మాల్‌లోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో చదువుకొని పదవ తరగతి ఫలితాలలో 9.5 తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిందని హిందీ సబ్జెక్టులో మళ్లీ రివాల్యూయేషన్ పెట్టించాడు. రివాల్యూయేషన్‌లో 9.7 పెరగడంతో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రామ్మూర్తి విద్యార్థి సిద్ధార్థగౌడ్‌ను అభినందించారు. తల్లిదండ్రులను సన్మానించారు.



సీఎం పర్యటన సందర్భంగా అరెస్టు చేయడం అన్యాయం
నవతెలంగాణ-సూర్యాపేట
జిల్లాకేంద్రంలో అభివృద్ధి నివేదన పేరుతో జరిగే టీఆర్ఎస్ బహిరంగ సభకు ముఖ్యమంత్రి వస్తున్నారని ముందస్తు అరెస్ట్‌లో భాగంగా పట్టణ ఎస్ఐ సైదులు ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి తనను అరెస్ట్ చేయడం అన్యాయమని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు విమర్శించారు.ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాత్రి నలుగురు పోలీసులు వచ్చి తలుపుకొట్టి ఎస్సీ రమ్మంటున్నారని బలవంతంగా ఇంటి నుండి తీసుకెళ్లారని తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసులు ప్రతిపక్ష,ప్రజాసంఘాల నాయకులను ముఖ్యమంత్రి వస్తున్నారని నాయకుల ఇండ్ల మీద పడి భయభ్రాంతులకు గురి చేసి తీసుకెళ్లడం పద్ధతిగా లేదన్నారు.సీఎం రాకను వ్యతిరేకిస్తూ ప్రకటనలు గాని,నిరసన ప్రదర్శనలు లేవని చెప్పినా వినకుండా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు.సీపీఐ(ఎం)తో పాటు అన్ని పార్టీల నాయకులను అదుపులోకి తీసుకున్నారన్నారు.అరెస్టయిన వారిలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్నశ్రీరాములు, ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజయ్య,కాంగ్రెస్ నాయకులు స్వామినాయుడు, ఎర్ర వీరస్వామి, ఆలేటి మాణిక్యం, సీపీఐ నాయకులు దంతాలరాంబాబు,ప్రభాకర్, కౌన్సిలర్ వెలుగువెంకన్న తదితరులు ఉన్నారు.



గన్‌లతో బెదిరించి దొంగతనానికి పాల్పడుతున్న దుండగులు

- ఇంట్లోకి చొరబడ్డ ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు
- పోలీసుల ఫిర్యాదుతో రంగంలోకి క్లూస్ టీం

నవతెలంగాణ-కోదాదరూరల్
కొన్ని రోజులుగా కోదాడలో వరుసదొంగతనాలు చోటు చేసుకోవడంతో పట్టణవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు.పోలీసులకు సవాలు విసురుతున్న దొంగతనాలు అరికట్టడంలో మాత్రం పోలీసులు పూర్తిస్థాయిలో విఫలమవుతున్నారని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు.దొంగలు మాత్రం వరుస దొంగతనాలతో ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. దొంగలను పట్టుకోవాల్సిన పోలీసులు రోడ్లపై మద్యం తాగిన వ్యక్తులపై ఫొటోలు తీస్తు ఫైన్‌లు వేస్తూ కాలమెళ్లదీస్తున్నారు.కోదాడలో ఎన్నడూ లేని రీతిలో దొంగలు గన్‌లతో బెదిరిస్తుండడంతో పట్టణ వాసులు హడలెత్తి పోతున్నారు.ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడిన సంఘటన పట్టణంలోని టీచర్స్‌కాలనీలో ఆదివారం ఉదయం 10:30 సమయంలో చోటుచేస్తుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... టీచర్స్ కాలనీకి చెందిన గోపిరెడ్డి తన కుటుంబంతో కలిసి నేరేడుచర్లకు వెళ్లారు. ఇది గమనించిన దుండగులు ముగ్గురు వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు.ఇంట్లోకి వెళుతుండడాన్ని గమనించిన ఎదురింటి వ్యక్తి నాగేందర్ వెంటనే గోపిరెడ్డికి ఫోన్ చేసి విషయం తెలియజేశారు.విషయం ఆయనకు తెలియజేస్తున్న క్రమంలోనే లోపల నుండే వ్యక్తులు వచ్చి ఎవరు మీరంటూ ఎదురింటి వ్యక్తిని తుపాకీతో బెదిరించి తన చరవాణిని లాక్కెళ్లారు.పూర్తిస్థాయి విచారణలో భాగంగా పోలీసులు ఖమ్మం జిల్లా నుండి క్లూస్‌టీమును రంగంలోకి దించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి
నవతెలంగాణ-చింతలపాలెం
రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని కొత్తగూడెంలో ఆదివారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ఉప్పతల నర్సింహారావు(35) పిల్లల చదువు నిమిత్తం విజయవాడలో నివాసముంటున్నాడు.వ్యక్తిగత కారణాల నిమిత్తం తన అన్నతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లాడు.తిరిగి గ్రామానికి వస్తుండగా హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఆగి ఉన్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.అన్న బాబురావుకు తీవ్రగాయాలయ్యాయి.క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఏరియాస్పత్రిలో చేర్పించారు.మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.





పేద మహిళలకు చీరలు పంపిణీ
నవతెలంగాణ-కోదాదరూరల్
పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్డులోని వారి స్వస్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో స్వర్గీయ గాలి రమేష్ నాయుడు 34 వర్ధంతి సందర్భంగాపట్టణానికి చెందిన 300 మంది పేద మహిళలకు ఆదివారం చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ,డివిజన్ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ బాజన్ ,ఎల్‌హెచ్‌పి ఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్యా రవినాయక్, రాష్ట్ర మాదిగ అడ్వకేట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వేల్పుల మోష,శ్రీనివాస్‌నాయుడు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పట్టా నాగరాజు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్‌గౌడ్, ఎల్‌హెచ్‌పీఎస్ నియోజక వర్గ అధ్యక్షుడు బర్మావత్ రాజీవ్ , గిరిజన సేవాలాల్ రాష్ట్ర కార్యదర్శి బర్మావత్ సీతారాం సింగ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి భాష్యం వంశి యాదవ్, మైనార్టీ నాయకులు షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

యువత స్వశక్తితో ఎదగాలి
నవతెలంగాణ-పెన్‌పహాడ్
యువత స్వశక్తితో ఎదగాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి అన్నారు.మండలంలోని మాచారం గ్రామానికి చెందిన పల్లె అశోక్ ఆధ్వర్యంలోని గ్రామంలోని బొడ్రాయి వద్ద నూతనంగా ఏర్పాటు కిరాణా దుకణాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లక సైదమ్మ బొబ్బయ్య, ముదిరెడ్డి వెంకటరెడ్డి,యంపిటిసి నాగునాయక్, మాజీ యంపిటిసి పల్లె సైదులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
నవతెలంగాణ-మఠంపల్లి
మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.మధ్యాహ్న భోజనం కార్మికులకు 3000 రూపాయలు వేతనం ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదన్నారు.వీరితోపాటు వెంటనే జీపీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని, కాంట్రాక్ట్ కార్మికులందర్ని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్‌రన్‌మియా, శాంతకుమారి, ఇంటి రవి,లాల్‌సాహెబ్, కుమారి, నాగరాజు, గోవిందమ్మసంతోషి, దేవదానం,భవాని తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ ఆశయాలను సాధించాలి

- కోదాడ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-కోదాదరూరల్
భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకై ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి కోరారు.ఆదివారం ఆయన జయంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.రాజీవ్‌ను నేటి యువత ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, టి పి సి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, లంకెల నిరంజన్ కౌన్సిలర్లు గంధం యాదగిరి, కర్రి సుబ్బారావు, షేక్ బాగ్దాద్, కంపాటి శీను, పాలూరి సత్యనారాయణ,డేగ శ్రీధర్, బాల్ రెడ్డి,రేపూరి వెంకటాచారి, అక్కిరాజు రజనీకాంత్, బజన్,షేక్ బాబా,దాదావలి,శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, సైది బాబు, శోభన్, సాయి తదితరులు పాల్గొన్నారు.



నూతన వ్యవసాయపద్ధతులతో పంటలు సాగు చేయాలి
నవతెలంగాణ-అర్వపల్లి
రైతులు నూతన వ్యవసాయ పద్ధతులతో పంటలను సాగు చేయాలని పీఏసీఎస్ చైర్మెన్ సురేందర్‌రెడ్డి అన్నారు.మండలంలోని కొమ్మాల గ్రామంలో ఎస్ఆర్ అగ్రికల్చర్ డ్రోన్ సర్వీస్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డా విజయమోహన్,సర్పంచ్ గంగదారి వెంకటమ్మవెంకటయ్య, ఉపసర్పంచ్ కుంట్ల రేణుక గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్, రాచకొండ వీరభద్రం, మాదం వీరారెడ్డి, బాలస్వామి, శిగ రంజిత్, వెంకట్రాములు,ప్రొప్రైటర్ నాగరాజు పాల్గొన్నారు.

పాల సెంటర్ భవనంకు మరమ్మతులు చేయాలని వినతి

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామంలో మదర్ డెయిరీ చైర్మెన్ దార సురేష్ , బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం వెంకట పాపిరెడ్డి, వైసిపి గాజుల లావణ్య వెంకటేష్ ఆధ్వర్యంలో మదర్ డెయిరీ భవనానికి మరమ్మతులు చేయించాలని కోరుతూ ఆదివారం వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి రెండు లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ గంగరాజు రామకృష్ణ, ఉప సర్పంచ్ మహేందర్, ప్రశాంత్, మధు, లింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవ తెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని వడ్డెర కాలనీకి చెందిన పలువురు నాయకులు ఆదివారం సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పల్లపు సమ్మయ్యతో పాటు మరికొంత మందియువకులు కాంగ్రెస్ లో చేరగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, గుండు శ్రీను, ఆలకుంట్ల రాజు, పల్లపు శ్రీరామ్, పల్లపు మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి జిల్లా సమస్యల పరిష్కారం కోసం...

ప్రజా ఉద్యమాలు

- భూ, స్థానిక సమస్యల పరిష్కారం కోసం నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ -భువనగిరిరూరల్

రాష్ట్ర రాజధానికి హైదరాబాద్ నుంచి మూసీనది ప్రారంభమై యాదాద్రి భువనగిరి జిల్లాకు చేరుకొని, సూర్యాపేట జిల్లాలో కలుస్తుంది. యాదాద్రి జిల్లాలో మూసీనదిని ప్రక్షాళన చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం ప్రదర్శించడం వలన ప్రజలు అనేక శారీరిక సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారు.

మూసి ప్రక్షాళన కోసం పోరాటం...

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు జీవన ప్రమాణాన్ని దెబ్బతీస్తున్న జల కాలుష్యాన్ని ప్రక్షాళన చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయడం లేదని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక దఫాలుగా ప్రజా పోరాటాలు నిర్వహించారు. పోరాటం చేసినప్పుడు నిధులు కేటాయిస్తామని ప్రకటనలు చేస్తూ ప్రభుత్వాలు పబ్బం గడుపుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం గంగానది ప్రక్షాళన కోసం రూ.20,000 కోట్లు కేటాయించినట్టు మూసీనది ప్రక్షాళన కోసం కేటాయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. జిల్లా ప్రజలకు స్వచ్ఛమైన సాగు, తాగునీరు అందించేందుకు బస్వాపురం రిజర్వాయర్ ద్వారా చెరువులు నింపి గోదావరి జిల్లాలో లింక్ చేసి జిల్లా ప్రజలకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. గడిచిన ఏడెనిమిదేండ్ల కాలంలో సాగుభూమి, ఇంటి స్థానాలు ఇచ్చిన దాఖలాలు లేవు. పేదలకు ఇచ్చిన భూములను ప్రభుత్వాలు బలవంతంగా లాగేసుకుంటూయని ఆరోపిస్తున్నారు. త్రిబుల్ ఆర్ పేరుతో బలవంతం భూసేకరణ చేస్తూ, పేదలకు భూములు పంచకుండా మండలాల్లో భూ పంపిణీ పై నిషేధం విధించారు. గతంలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి పట్టాలు పంపిణీ చేసేవారు. కానీ ప్రస్తుతం ఇండ్ల స్థలాల కోసం కేటాయించబడిన భూములకు పట్టా సర్టిఫికెట్లు ఉన్న భూమి అప్పగించకుండా, రెవెన్యూ శాఖ అధికారులు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. డబుల్ బెడ్‌రూమ్‌లో పంపిణీ చేస్తావని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ పూర్తి స్థాయిలో ఎక్కడ కూడా అమలు రావడంలేదు. గృహ లక్ష్మీ పథకం సామాజిక తరగతులకు ఇచ్చే ఆర్థిక సహకారాన్ని రాజకీయ జోక్యం లేకుండా గ్రామసభల ద్వారానే ఎంపిక చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

చిన్న నీటి వనరులను పట్టించుకోని ప్రభుత్వాలు...

చిన్న నీటి వనరులైన బునాదిగాని, పిలాయిపల్లి , ధర్మారెడ్డిపల్లి కాల్వలు చేపట్టిన దశాబ్దాలు గడుస్తున్నా ఒక అడుగు ముందుకు , రెండు అడుగులు వెనుకకు అన చందంగా పనులు కొనసాగుతూ అసంపూర్తిగా మిగిలిపోయాయి. బస్వాపురం రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తి చేయడంలో ప్రభుత్వం పెట్టిన గడువులు ముగిసిపోగా అనేకసార్లు ప్రాజెక్టు గడువును పొడిగించిన దాఖలాలు ఉన్నాయి. అయినప్పటికి పూర్తి కాకపోవడం గమనార్హం. ఆలేరు నియోజకవర్గం సంబంధించి గంధమల్ల రిజర్వాయర్ మొదట్లో ప్రకటించినప్పటికీ ప్రస్తుతం ఆ ప్రాజెక్టు పేరును ఎక్కడ కూడా ఉచ్చరించని పరిస్థితి నెలకొంది. సంస్థన్ నారాయణపురం మండలంకు నీరు అందించే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనుల పై స్పష్టత లేదు. భువనగిరి మండలం వడపర్తి గ్రామం వద్ద కత్వా కాల్వ లోకి నీరు అందించి, భువనగిరి ప్రాంతానికి గోదావరి జిల్లాలను అందించాలని ప్రజలు కోరుతున్నారు.

జిల్లాలో కాలుష్య సమస్యలు

యాదాద్రి భువనగిరి జిల్లా హైదరాబాద్ కేంద్రానికి దగ్గర ఉండటంతో ఇండస్ట్రీల వలన వాయు కాలుష్యం ఏర్పడుతుంది. భువనగిరి, బీబీనగర్,చౌటుప్పల్ మండలాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. గతంలో కాలుష్యకారక నీటిని శుభ్రం చేయకుండా బోర్లు వేసి, డైరెక్ట్ గా భూగర్భ జలాలను కలుషితం చేసిన దాఖలాలు జిల్లా ప్రజలకు విదితమే.



మూసీనది ప్రక్షాళన పాదయాత్ర దృశ్యం

సమస్యలపై సమర శంఖారావం

సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజల సమస్యలపై శంఖారావం పూరిస్తూ ఈనెల 21వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం ధర్నాకు పిలుపునిచ్చింది.

సీపీఐ(ఎం) డిమాండ్స్

గతంలో ఇంటి స్థలాలకు పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేసి, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ సహాయం అందజేయాలి. ఇళ్ల స్థలాలు లేని వారికి 125 గజాల స్థలాన్ని ఇవ్వాలి. అవకాశం ఉన్న కేంద్రాలను గుర్తించి పేదలకు సాగు భూమిని పంపిణీ చేయాలి. భూ పంపిణీ నిషేదని చేయాలి. భూ సమస్యల పరిష్కారం కోసం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి, సమస్యలనూ పరిష్కరించాలి. మూసినది ప్రక్షాళనకు గంగానది ప్రక్షాళన తరహాలో కేంద్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలి. మూసి పరివాహక ప్రాంతంలో జల కాలుష్యం బారి నుండి కాపాడడానికి కాళేశ్వరం ప్రాజెక్టు (బస్వాపురం రిజర్వాయర్) ద్వారా బునాదిగాని కాలువ, భీమ లింగం, దర్మా రెడ్డిపల్లి,ఆసిఫ్ నహర్ కాల్వలోకి గోదావరి జిల్లాలను మళ్లించేందుకు ప్రణాళిక రూపొందించి, నిధులు విడుదల చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నారాయణపురం, చౌటుప్పల్ పట్టణానికి మీరు అందించే పనులను వెంటనే చేపట్టాలి. బస్వాపురం ప్రాజెక్టు పనులకు నిర్మిత గడుపు పెట్టి, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి. గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణంపై సీఎం ప్రకటన చేసి నిధులు మంజూరు చేయాలి. వర్షాలు వలన ప్రజల రాకపోకలకు ప్రమాదకరంగా మారిన చోటా నూతన కల్వర్టు,బ్రిడ్జి లను నిర్మించాలి. భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ,పీజీ కళాశాలలు ఏర్పాటు చేస్తూ, చౌటుప్పల్‌లో డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి.బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలి. జిల్లాలో ఏయిమ్స్ అధ్వర్యంలో సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి, సంచార వైద్యం ద్వారా విస్తృత సేవలు అందించాలి. భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రిని విస్తరనతో పాటుగా, 300 పడకల ఆసుపత్రిగా మార్చాలి. ఆలేరు, మోత్కూరు, రామన్నపేట ఆస్పత్రులను ఏరియాస్పత్రులుగా అభివృద్ధి చేయాలి. గృహలక్ష్మి పథకం సామాజిక తరగతులకు ఇచ్చే ఆర్థిక సహకారాన్ని గ్రామసభల ద్వారా లబ్దిదారులకు ఎంపిక చేయాలి. ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలి. యాదగిరిగుట్ట చుట్టూ వెలసిన వెంచర్లలో గ్రామపంచాయతీ అవసరాలకు కేటాయించిన పది శాతం భూములలో పేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి.

జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ ఐదుగురు ఎమ్మెల్యేలతో కలిసి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్



జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అయిదుగురు ఎమ్మెల్యేలతో కలిసి అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని పార్టీలు ఎన్నికల కోసం హడావిడి చేస్తుండగా కేవలం సీపీఐ(ఎం) మాత్రమే ప్రజా సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కార కోసం పోరాటాలు నిర్వహిస్తోంది. జిల్లా సమగ్రాభివృద్ధికి సీపీఐ(ఎం) ఒక విజన్ పోరాటం చేస్తుందని, కలెక్టర్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తే జిల్లా సమగ్ర అభివృద్ధికి సంబంధించి సమగ్ర నివేదికను అందజేస్తాం. నూతన జిల్లా మౌలిక రంగంలో వెనుకబాటుకు గురవుతుంది. సాగునీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం వాహిస్తున్నది. కరువు ప్రాంతమైన సంస్థ నారాయణపురం మండలానికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని అందించాలి. ప్రభుత్వం డీపీఆర్ ప్రాజెక్టు రిపోర్ట్ సమర్పించాలి. సీఎం కేసీఆర్ గందమల్ల ప్రాజెక్టు గురించి స్వయంగా ప్రకటించినా ఇప్పటివరకు అతీగతి లేదు. చిన్న నీటి కాల్వ వనరులైన బునాదిగాని ధర్మారెడ్డి కాల్వ , పిలాయిపల్లి కాలువ పనులు రెండు దశాబ్దాలుగా అసంపూర్తిగా పూర్తవుతున్నాయని దీనికి ప్రభుత్వాలు సరియైన నిధులు కేటాయించకపోవడమే కారణం. మూసీ కాల్వ నీటిపై జిల్లాలోని భువనగిరి, పోచంపల్లి, బీబీనగర్, వలిగొండ, రామన్నపేట, చౌటుప్పల్ ఈ ఆరు మండలాలతో పాటు, మోత్కూర్, ఆత్మకుర్ మండలాల్లోని కొన్ని గ్రామాలు పరోక్షంగా ఆధారపడి ప్రజల జీవనం కొనసాగిస్తున్నారు. బీజేపీ ప్రభుత్వం గంగానది ప్రక్షాళనకు కేటాయించినట్టు మూసీ నదికి కేటాయించాలి. బస్వాపురం రిజర్వాయర్ ద్వారా చిన్న నీటి వనరులకు లింకు చేసి గోదావరి జిల్లాలను అందించాలి.

21న వైన్ షాపులకు లాటరీ పద్ధతిలో ఎంపిక

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

ఈనెల 21న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ 2023 - 25 గాను మద్యం పాలసీని విడుదల చేయగా, జిల్లాలో 82 వైన్ షాపులకు గాను లాటరీ పద్ధతిలో ఎంపిక చేయనున్నట్లు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 21వ తేదీన ఉదయం 11 గంటలకు లాటరీ ప్రారంభమవుతుందని దరఖాస్తు దారులు ఉదయం 10 గంటల వరకు రాయగిరిలోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్‌కు చేరుకోవాలని, తమ ఇంట ఎంట్రీపాస్ తీసుకు రావాలని, లేనియెడల అనుమతించబడరని తెలిపారు. మొదటగా షాప్ నెంబర్ వైడిబి001 నుంచి వైడిబి 27 వరకు భువనగిరి ఎక్సైంజ్ పరిధిలో లాటరీ తీయబడునని, రామన్నపేట షాప్ నెంబర్ వైడిబి 28 నుంచి ప్రారంభమై వైడిబి 45 వరకు ఉంటుందని, ఆలేరులో వైడిబి 46 నుంచి వైటిబి 67 వరకు, మోత్కూర్ పరిధిలో షాప్ నెంబర్ వైడిబి 68నుంచి వైడిబి 82 వరకు షాపులకు లాటరీ తీయబడునున్నట్లు తెలిపారు. లాటరీలో షాపు వచ్చినవారు సంవత్సరం లైసెన్స్ ఫీజులో ఒకటి బై ఆరవ వంతు (1/6) ఫీజు చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించారు. లాటరీ షాపు దక్కించుకున్న వారు 1/6 వంతు ఫీజు చెల్లించినట్లయితే ఐదు లక్షల అపరాధ రుసుం విధించ నున్నట్లు, అతనిని తొలగించి మిగిలిన దరఖాస్తుదారులకు లాటరీ తీయబడనునట్లు తెలిపారు. ఎవరైనా దరఖాస్తు దరుడు రాకపోతే అతనితో కూడా వేసి లాటరీ తీయడం జరుగుతుందని, అతనికి షాపు వచ్చినట్లయితే టోకెన్ పక్కన పెట్టిమళ్లీ తీయనున్నట్టు తెలిపారు.

తుక్కాపూర్‌లో శ్రీ బుగ్గ పోచమ్మ దశపతి రాజుల కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ -భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో శ్రీ బుగ్గ పోచమ్మ దశపతి రాజుల కళ్యాణ మహెూత్స కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్షులు తోట్ల స్వామి యాదవ్, భువనగిరి ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్, వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోనపురి కవిత రాములు , బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జడల యషీల్ గౌడ్ లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ పుట్ట అరుణ వీరేష్ యాదవ్, ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు రాసాల శేఖర్ యాదవ్, రాసాల కుమార్ యాదవ్,వల్లపు సతీష్, ఏడు మేకల మహేష్ యాదవ్,రాసాల శ్రీశైలం పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీచేసిన ప్రభుత్వ విప్ సునీత

నవతెలంగాణ -ఆలేరుటౌన్



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఆదివారం మున్సిపల్ పరిధిలోని, ఆరో వార్డు బహదూర్ పేటలో, ఇల్లు లేని పేదలకు, ఇతర లబ్దిదారులకు ప్రభుత్వ స్థలంలో లేఔట్ చేయగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పట్టాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి, ఎమ్మార్వో ఎండి .ఇద్రిస్ , ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్,ఆరో వార్డు కౌన్సిలర్లు రాయపురం నరసింహులు, బేతి రాములు, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, సెక్రెటరీ జనరల్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుండే సంపత్, పత్తి వెంకటేష్, నాయకులు జంపాల దశరథ, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22న ఆలేరులో వైయస్సార్ గార్డెన్లో జరిగే ఆలేరు నియోజకవర్గం సదస్సును జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు స్వరూపంగా ప్రకాష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని శర్బనాపురం గ్రామపంచాయతీ ముందు వికలాంగులతో కలిసి కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. వికలాంగుల పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని, నామినేటెడ్ పోస్టుల్లో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోల్లపల్లి స్వామి ,మాజీ సర్పంచ్ సీత శ్రీహరి ,నరసింహులు, నర్సింగరావు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టరూరల్ : వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22 న ఆలేర్ పట్టణంలోని వై యస్ ఎన్ గార్డెన్ లో ఆలేరు నియోజకవర్గస్థాయి సదస్సు సందర్భంగా ఆదివారం, యాదగిరిగుట్ట మండలం సైదాపురం, మాసాయిపేట, గౌరాయపల్లి గ్రామాలలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. సైదాపురం, మాసాయిపేట, గౌరాయపల్లి గ్రామాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న వికలాంగుల సమస్యల పరిష్కారం కోసంవికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిరంతరం కృషి చేస్తుందని, అందులో భాగంగానే ఈ నియోజకవర్గ సదస్సు నిర్వహిస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, రుద్రబోయిన రాని, రుద్రబోయిన సంగీత, ఇమాంబి, ఎం జంగయ్య, బండి గౌరీ, మెరుగు బాబు, పల్లపాటి రాజు, పుట్ట రమేష్, చీమల వెంకటేశం, కందారపు సత్యం తదితరులు పాల్గొన్నారు.

నీటి వనరులను రక్షించడమే అందరిబాధ్యత లక్ష్యం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

నీటి వనరులను సంరక్షించడమే అందరి బాధ్యత అనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు కోటగిరి శేఖర్ అన్నారు. పునీత్ సాగర్ అభియాన్ అవగాహన కార్యక్రమం, కాడెట్ల డిబేట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ ,ఇతర వ్యర్థాలను తొలగించడం ద్వారా సముద్ర తీరాలు, బీచ్‌లు, నదులు , సరస్సులతో సహా ఇతర నీటి వనరులను శుభ్రపరిచే ప్రయత్నంలో ఎన్సిసి ద్వారా పునీత్ సాగర్ అభియాన్ ప్రారంభించబడిందని వివరించారు. ఎన్సీసి అధికారి దూడల వెంకటేష్ మాట్లాడుతూ పునీత్ సాగర్ అభియాన్ ద్వారా నీటి లభ్యత పరిసరాలను శుభ్రపరచడమే కాకుండా, బీచ్‌ల పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ చర్యలు చేపట్టబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరనాథ్ రెడ్డి, మంద సోమరాజు, యోగేశ్వర్ రావు, శ్యామసుందరి, సాంబశివ, మురళి, రవి, వేణు, కవిత, స్వర్ణలత, మీరా, విజయలక్ష్మి కాడెట్లు అక్కినపల్లి భాను, శ్రీజశ్విని, హేమంత్, అర్చన తదితరులు పాల్గొన్నారు.

కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణల- భువనగిరి

భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రడ్డిపై కుంభం అనీల్ కుమార్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని వెంటనే క్షమాపణ చెప్పాలని డీసీసీ అధ్యక్షులు ఆడెప్ సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ప్రిన్స్ కార్నర్ వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు బి ఆర్ ఎస్ నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి గెస్ట్ హౌస్ లో మీడియా సమావేశంలో తొమ్మిదేండ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉండి బీఆర్ఎస్ లో చేరారని తెలిపారు. అభద్రతాభావంతో సంవత్సర కాలంగా పార్టీ ఫిరాయించడానికి కుంభం పలుమార్లు ప్రయత్నించాడని విమర్శించారు. టికెట్టు రాదేమో అన్న అపోహతో ముందే కేసీఆర్ తో ఒప్పందం చేసుకొని వెళ్లిపోయారన్నారు. ఈ సమావేశంలో పంజాల రామాంజనేయులు గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నాక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, పట్టణ ఉపాధ్యక్షులు జిట్టా మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు ఇవ్వకపోతే పోరాటాలు ఉధృతం

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

నవతెలంగాణ - భువనగిరి



ప్రభుత్వము రెవెన్యూ అధికారులతో విచారణ చేసి ఇండ్లు లేని వారి జాబితాలో పేర్లు ప్రకటించిన వారందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో లబ్ధిదారులు డబుల్ బెడ్ రూమ్ లేక ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు .మున్సిపల్ పరిధిలో 2500 మంది ఇల్లు లేని నిరుపేదలు ఉన్నారని ప్రభుత్వం ప్రకటించిన్నారు. అందులో 440మందికి మాత్రమే ఇల్లు కేటాయించారని తెలిపారు. మిగతా వారికి కేటాయించాలని కోరారు. దశలవారీగా ఇళ స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తుపుల అభిలాష్ ,పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, సహాయ కార్యదర్శి చింతల మల్లేశం, పట్టణ కార్యవర్గ సభ్యులు చింతల పెంటయ్య వనం పూజిత పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి చెందిన ఎర్రగోని లింగస్వామి అనారోగ్యంతో మృతిచెందాడు. ఆదివారం పదో తరగతి 2003-04 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన రూ.15వేలతో పాటు నిత్యావసర సరుకులను లింగస్వామి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమార్, బాలగోని లక్ష్మణ్, నల్ల శంకర్, గంట నరేంద్రసాగర్, మలిగె స్వామి, సరిపల్లి బుచ్చిరాములు, అనెమోని శంకర్, రెడ్డబోయిన మల్లేశ్, కరీమ్, శేఖర్, వర్ధం శంకర్ పాల్గొన్నారు.

బీబీనగర్, భువనగిరి చెరువులకు కొత్త అందాలు

- రూ.17 కోట్లతో చేపడుతున్న హెచ్ఎండీఏ
- నేడు శంకుస్థాపన చేయనున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ -భువనగిరిరూరల్

జిల్లా కేంద్రంలోని భువనగిరి చెరువును రూ.11 కోట్ల తో, బీబీనగర్ చేరువను ఆరు కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. పట్టణ ప్రజలకు అహ్లాదకరమైన పచ్చదనం ఏర్పాట్లు, రివర్ వ్యూ పార్కులు, వ్యూ పాయింట్స్, సందర్శకుల కోసం బెంచీలు, పాత్ వేస్ వంటి అదనపు ఆకర్షణలు కల్పిస్తున్న హెచ్ఎండీఏ పనులకు సోమవారం భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారు.యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దివ్య క్షేత్రం సందర్శనకు వస్తున్న భక్తుల సంఖ్య నానాటికి పెరుగుతున్న నేపథ్యంలో ఆ మార్గంలో ఉన్న బీబీనగర్, భువనగిరి(పెద్ద చెరువు) చెరువులను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) కి అప్పగించింది.రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటి రామారావు ఆదేశాల మేరకు ఎంఏయుడి స్పెషల్ చీఫ్ సెక్రటరీ, హెచ్ఎండిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ అర్వింద్ కుమార్ పర్యవేక్షణలో ఇంజనీరింగ్, అర్బన్ ఫారెస్ట్ అధికారులు దాదాపు రూ.17 కోట్ల వ్యయంతో బీబీనగర్, భువనగిరి చెరువుల బ్యూటిఫికేషన్ పనులను హెచ్ఎండీఏ నిర్వహించనున్నది. సీఎం కె.చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు వరంగల్ నేషనల్ హైవే(నేషనల్ హైవే -65) ఘట్ కేసర్ నుంచి ఆలేరు వరకు జాతీయ రహదారి అంతా హెచ్ఎండిఏ గ్రీనరీని అభివృద్ధి చేసిన సంగతి తెలిసింది. భువనగిరి, బీబీనగర్ చెరువులను అందంగా తీర్చి దిద్దితే పర్యాటక రంగంగా భువనగిరి జిల్లా అభివృద్ధి చెందనుంది. హైదరాబాద్‌లో జంటనగరాలను కలిపి ట్యాంక్ బండ్ తరహాలో బీబీనగర్, భువనగిరి చెరువుల ట్యాంక్ బండ్‌లను ప్రతిష్టపరచడంతో పాటు వాటిపై పచ్చని అందాలతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తీసుకువచ్చే విధంగా పలు రకాల పూలమొక్కలు, బొమ్మలు పిల్లల కోసం ఆటపరికరాలు, పాదచారుల కోసం వాక్ వేస్(నడకదారులు), యువతీ యువకుల కోసం జిమ్ పరికరాలను (జిమ్ ఎక్విప్ మెంట్), సందర్శకులు సేదతీరేందుకు బెంచీలు, చెరువు అందాలను వీక్షించేందుకు వ్యూ పాయింట్స్ వంటివి హెచ్ఎండిఏ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. బీబీనగర్, భువనగిరి చెరువుల పరిసరాలలో వీధి దీపాల ఏర్పాట్లు, ఇప్పటికే ఆ చెరువుల పరిసరాల్లో ఉన్న స్మశానవాటికలు, దోబీ ఘాట్ వద్ద వాటికి అవసరమైన ప్రహరీగోడల నిర్మాణాలు హెచ్ఎండిఏ పూర్తిచేసే పనిలో ఉంది.

నేడు కలెక్టరేట్ ఎదుట మహాధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ- గుండాల

స్థానిక ప్రజా సమస్యలను పరిష్కరించాలని నేడుయాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) గుండాల కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు.ఆదివారం గుండాల మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో భూ పంపిణీ,ధరణి పోర్టల్,విద్యా,వైద్యం, విద్యుత్, బిక్కేరు వాగులో హైలెవల్ బ్రిడ్జి,చెక్ డ్యాముల నిర్మాణం,రహదారులు,పెండింగులో ఉన్న సాగునీటి కాలువల నిర్మాణం,భూ నిర్వాసితులకు పరిహారం వంటి సమస్యలతో ప్రజల అనేక ఇబ్బందులు పడుతున్నారని మండల కేంద్రంలో జూనియర్ కాలేజి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సౌకర్యం కల్పించి ముప్పై పడకల ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,యండి ఖలీల్ పాల్గొన్నారు.

మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలి

- అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల డిమాండ్
- సమావేశం వద్దకు వచ్చి అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆదివారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సాయిరాం డిగ్రీ కాలేజీ ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ మాట్లాడుతూ జిల్లాలో, నియోజకవర్గాల్లో మోత్కూరు ప్రాంతం వెనుకబడి ఉందని, ఈ ప్రాంతం అభివృద్ధి చెందడం కోసం ప్రభుత్వం మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలను కలిపి మోత్కూరు కేంద్రంగా రెవెన్యూ ఏర్పాటు చేయాలని, రెవెన్యూ డివిజన్ ఏర్పడితే మోత్కూరు నియోజకవర్గంగా ఏర్పడుతుందని, వంద పడకల ఆస్పత్రి, పోస్టుమార్టం సదుపాయం, కోర్టు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఐటీఐ కాలేజీ లాంటి సౌకర్యాలు ఏర్పడతాయన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి మండలం కావడంతో ఈ ప్రాంత అభివృద్ధికి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుచేయాల్సిందేనని నాయకులంతా ముక్తకంఠంతో కోరారు. రెవెన్యూ డివిజన్ సాధన కోసం దశలవారీ పోరాట కార్యక్రమాలు నిర్వహించాలని అఖిలపక్షం నాయకులు సమావేశంలో తీర్మానించారు. సమావేశం జరుగుతుండగా బీఆర్ఎస్ కార్యకర్తలు కొందరు అక్కడకు వచ్చి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. పార్టీలో, ప్రభుత్వంలో ఉన్నప్పుడు డివిజన్ ఏర్పాటు కోసం ఎందుకు ప్రయత్నించలేదని, అఖిలపక్షం సమావేశం ఎందుకు నిర్వహించలేదని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే కూడా మోత్కూరు డివిజన్ సాధనకు కృషి చేస్తున్నారని, ఎమ్మెల్యేను, ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికే ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. అఖిలపక్షం నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుని ఉద్రిక్తతకు దారితీయడంతో స్థానిక పోలీసులు కలుగజేసుకుని ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించారు. అఖిలపక్షం సమావేశంలో అవిశెట్టి అవిలిమల్లు, బొల్లు యాదగిరి, బయ్యని రాజు, బుర్ర శ్రీనివాస్, సూదగాని పాండు, కారుపోతుల వెంకన్న, యానాల దామోదర్ రెడ్డి, అన్నెపు వెంకట్, కూరపాటి రాములు, దామరోజు సత్యనారాయణచారి, సజ్జనం మనోహర్, పుల్కరం మల్లేష్, కూరెళ్ల శ్రీరాములు, ఎండి.గాలిబ్, అవిశెట్టి రామచంద్రు, ఉయ్యాల అంజయ్య, సుదగాని రాములు తదితరులు పాల్గొన్నారు.

'అధికార పార్టీ నాయకుల బంధుగా బీసీబంధు'

నవతెలంగాణ-నాంపల్లి

బీసీ బందు పథకం అధికార పార్టీ నాయకుల బంధుగా మారిందని నాంపల్లి మండల బిజెవైఎం అధ్యక్షుడు నాంపల్లి సతీష్ విమర్శించారు. ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర జనాభాలో 50శాతంపై చిలుకు ఉన్న బీసీలకు ఇచ్చే లక్షలో కూడా వివక్ష ఎందుకు అని ప్రశ్నించారు. బీసీ బందు అర్హులైన నిరుపేద కులవృతులు చేసుకునే వారికి ఇవ్వకుండా మొత్తం బీఆర్ఎస్ నాయకులకు ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి పూర్తిగా విచారణ జరిపించి అర్హులైన నిరుపేదలకు 'బీసీబంధు' కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనియెడల రానున్న రోజులలో బీసీలతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి కామిశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మరేపాక శివగౌడ్, నాయకులు నాంపల్లి శివ, బోల్గం శ్రీకాంత్, చింతపల్లి ప్రకాష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరమ్ సదస్సు పోస్టర్ అవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 27 న హైద్రాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆదివారం మిర్యాలగూడలోని అమరవీరుల స్థూపం వద్ద అవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు ఫోరమ్ నాయకులు మారం శ్రీనివాస్, మాలోత్ దశరథ్ నాయక్‌లు మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యకారులకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమకారులకు సంక్షేమ పథకాల మంజూరులో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉద్యకారులకు ఉచిత వైద్యం కోసం హెల్త్ కార్డులు జారి చేయాలని కోరారు. ఉద్యమకారులకు నామినేటెడ్ పదవుల ఎంపికలో ప్రాదాన్యత ఇవ్వాలని, ఎన్నికల్లో పోటీకి ఉద్యకారులను ఎంపిక చేయలేని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యకారుల ఫోరమ్ నాయకులు రాపోల్ పరమేష్, కోటయ్య, వెంకటయ్య, చేగొండి మురళియాదవ్, కొత్తపల్లి సైదులు, సోలమన్ రాజు, అశోక్‌కుమార్, బంటు కవిత, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్లను మండలం చేయాలి

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని పులిచెర్ల గ్రామపంచాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని ఆదివారం 15 గ్రామాలకు చెందిన నాయకులు పులిచర్లలో దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మండల సాధన సమితి సభ్యులు గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పులిచర్ల గ్రామపంచాయతీకి ఉన్న పన్నెండు గ్రామ సర్పంచ్లు మండలం ఏర్పాటు కావాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డంపల్లి శ్రీధర్‌రెడ్డి పురుషోత్తమరెడ్డి, ఉపసర్పంచ్ చిరంజీవి, నాగయ్య, చెన్నారెడ్డి, సాధన సమితి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల కేంద్రానికి చెందిన ఐతరాజు మణెమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఆదివారం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ మండల నాయకులు పగడాల సైదులు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె తల్లి బాలమ్మకు 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునగాల నాగేశ్వరావు, పాతనబోయి భాస్కర్, పాతనబోయిన మల్లయ్య, పాతనబోయిన చంద్రయ్య, పాతనబోయిన మహేష్,పాతనబోయిన వనమాలు, జూపల్లి ప్రశాంత్, పాతనబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ సంతాప సభ సన్నాహాక సమావేశం

నవతెలంగాణ-నాంపల్లి



ఈనెల 26న నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న సంతాప సభ కోసం ఆదివారం నాంపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అఖిలపక్షాల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజానాట్యమండలి, తెలంగాణ ప్రజానాట్యమడలి జననాట్యమండలి, అరుణోదయ కళాకారులచే ఆటపాట మాట కార్యక్రమాలు ఉంటాయని, ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ హరిగోపాల్, విమలక్క, గోరేటి వెంకన్న, జయరాజు, పాశం యాదగిరి, పాల్గొంటున్నారని తెలిపారు. అభ్యుదయ వాదులు, కళాకారులు, కళాభిమానులు మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ, బీజేపీ మండల అధ్యక్షులు పూల వెంకటయ్య, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొరె సాయిరాం, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గాదపాక వేలాద్రి, నాంపల్లి ఉపసర్పంచి అస్రబి చాంద్ పాష, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ సీఐటీయూ మండల నాయకులు పల్లెటి హరికృష్ణ, వెంకటయ్య, స్వామి, యాదగిరి, సంజీవ, సాయి, టిల్లు, కోటేష్, రాంబాబు, పృథ్వి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్‌ను కొండేటి మల్లయ్యకే కేటాయించాలి

● నకిరేకల్ మండల నాయకుల ఏకగ్రీవ తీర్మాణం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ టికెట్ ను కాంగ్రెస్ పార్టీకే కేటాయించాలని నకిరేకల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని శకుంతల ఫంక్షన్ హాల్లో డీసీసీ ప్రధాన కార్యదర్శి యాస కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ మండల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు తీర్మానాలను ప్రతిపాదించి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 15 ఏండ్లుగా నకిరేకల్ నియోజకర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్యకు అసెంబ్లీ టికెట్ విషయంలో బంగపాటు కల్పించిందని ఆవేదన చెందారు. నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొంది టీఆర్ఎస్ పార్టీలో చేరిన నాటి నుంచి, కాంగ్రెస్ పార్టీని సమన్వయం చేసుకుంటూ వస్తున్నారన్నారు. పార్టీ కోసం అలుపెరుగకుండా శ్రమించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శికి టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ మండల సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాసకర్ణాకర్ రెడ్డి, సామ రవిందర్ రెడ్డి, బొప్పని యాదగిరి, పల్ రెడ్డి ఉపేందర్ రెడ్డి, ఆదిమల్ల మధు, తొడుసు సైదులు, ఆదిమల్ల లక్ష్మయ్య వి.వెంకటేశ్వర్లు, సీ.బాల మల్లు, బి.సుధాకర్, సీహెచ్ సైదులు, జె శ్రీను, ఎస్ లింగయ్య, గాలయ్య, ఎస్ సురేందర్ రెడ్డి, ఎస్ అంజయ్య, లింగయ్య, ఆర్.గోవింద్ పాల్గొన్నారు.



'కృష్ణయ్య కుటుంబానికి అండగా ఉంటా'

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలంలోని కొరటికల్ గ్రామంలో బతుకు దెరువు కోసం వ్యవసాయ సాగు చేస్తే వచ్చిన నష్టానికి చేసిన అప్పు తీర్చే మార్గం లేక మనస్తాపానికి గురై అన్నం కృష్ణయ్య గత 10 రోజుల క్రితం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదివారం మృతుడు కృష్ణయ్య ఇంటికి వెళ్లి రూ.2లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అధైర్య పడకుండా పట్టుదలతో ముందుకెళ్ళినప్పుడు ఇలాంటి ఇబ్బందులనైన ఎదుర్కోవచ్చని యువతకు సూచించారు. అధైర్యపడి ఆత్మహత్యలు చేసుకుంటే కుటుంబాలు రోడ్డునపడే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. అప్పుల బాధతో బాధతో ఆత్మహత్య చేసుకున్న అన్నం కృష్ణయ్య కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు బూడిద లింగయ్యయాదవ్, కొంపెల్లి సర్పంచ్ జాల వెంకన్నయాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పందుల భాస్కర్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండి.అన్వర్, మందుల బీరప్ప, ఈద పవన్ తదితరులు పాల్గొన్నారు.

చిన్ననాటి స్నేహితునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన పెద్ది వెంకటేశ్వర్లు ఇటీవల తాడిచెట్టుపై నుండి కింద పడి గాయాల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న 1984 85 బ్యాచ్ విద్యార్థులు తమ చిన్ననాటి స్నేహితుడు వెంకటేశ్వర్లుకు వైద్య సేవల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మిత్రులు సాబాదు వెంకటరెడ్డి, కొప్పు సత్తయ్య, నల్లగొండ వెంకటయ్య, ఐటిపాముల గోవర్ధన్, పుట్ట లక్ష్మయ్య, పసునూరి సోమయ్య బెజవాడ బిక్షం, నిమ్మల సైదులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-చింతపల్లి



క్రీడలతోటే మానసిక ఉల్లాసం కలుగుతుందని బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు అండెకార్ అశోక్, సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన 25 మంది యువకులకు క్రికెట్ సంబంధించిన దుస్తులను, వారికి కావాల్సిన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చేతిలో దేశ భవిష్యత్తు ఉంటుందని యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమని, చిన్నప్పటి నుంచే ఉన్నతమైన స్థానాలకు ఎదగాలన్నారు. అదేవిధంగా కురుమేడు గ్రామానికి చెందిన చిక్కొండ పెద్దిరాజు తన పట్టా భూమి క్రికెట్ ప్రాంగణానికి విరాళంగా ఇవ్వడం చాలా సంతోషకరమని పలువురు కొనియాడారు. క్రీడలు ఆడే క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో క్రికెట్లో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు చిక్కొండ పెద్దిరాజు, ఉప సర్పంచ్ పి.జంగయ్య కానుగుల ఆనందు, కురుమేటి వెంకటేష్, ఇమ్రాన్ ఖాన్, యువత తదితరులు పాల్గొన్నారు.




పురాతన మూలికా వైద్యాన్ని వెలుగులోకి తీసుకురావాలి

పండిట్ శ్రీనివాస్ గురూజీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

సాంప్రదాయ బద్ధమైన పురాతన ఆయుర్వేద మూలికా వైద్యాన్ని తిరిగి వెలుగులోకి తీసుకువచ్చి ప్రోత్సహించాలని మూలికా వైద్య నిపుణులు పండిట్ శ్రీనివాస్ గురూజీ అన్నారు. ఆదివారం మిర్యాలగూడలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తనకు 33 ఏండ్ల వయసులో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండడంతో కేరళలోని మూలికా వైద్యాన్నిపుణుల వద్దకు వెళ్లగా వారి వద్ద శిక్షరికం తీసుకొని మూలికా వైద్యాన్ని నేర్చుకున్నానని తెలిపారు. పురాతన కాలంలో పసరకట్టు, పురుడు పోసే మహిళలు, అదేవిధంగా పలు వ్యాధులకు చికిత్స చేసే మూలికా వైద్యులు ఉండేవారన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మూలిక వైద్యాన్ని చేసే వారిని గుర్తించి సర్టిఫికెట్‌ను ఐదేళ్లపాటు అనుమతి ఉండేలా ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం ఇంగ్లీష్ వైద్యానికి అలవాటు పడిన ప్రజలు రాబోయే రోజుల్లో ఈ వైద్యం ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపదని డబ్ల్యూహెచ్ఓ సైతం తెలిపిందని గుర్తు చేశారు. అందువల్ల వనమూలికలతో చేసే మూలికా వైద్యాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి అంతరించిపోతున్న సాంప్రదాయ మొక్కలను సంరక్షించుకుంటూ, మూలిక వైద్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ప్రజలకు తక్కువ ఖర్చుతో పలు రోగాలను నయం చేసేందుకు ఈ మూలికా వైద్యం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.



ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కొండ ప్రసాద్‌గౌడ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుని కుటుంబ సభ్యులు ఆదివారం దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆగ్రామంలోని హరిహర అంబికా ఆంజనేయ లారీ డ్రైవర్స్ యూనియన్ చిన్నకాపర్తి సభ్యులు హాజరై మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. యూనియన్ తరఫున సేకరించిన 50వేల రూపాయల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కొత్త వెంకటేశంగౌడ్, ఉపాధ్యక్షుడు మెట్టు నరసింహ, కార్యదర్శి గురిజ సుధాకర్, కోశాధికారి వీరమల్ల రాములు, సలహాదారుడు పాకాల నరసింహ, కార్యవర్గ సభ్యులు కొత్త భాస్కర్‌గౌడ్, మామిడి అశోక్ గౌడ్, ఆవుల సత్తయ్య, కొత్త మల్లేష్, వల్లపు వెంకన్న, చిట్టిపోలు శివ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వస్తేనే అభివృద్ధి జరుగుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఐలయ్య అన్నారు. యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం, రామలింగంపల్లి గ్రామం నుండి సుమారు 300 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానుగో బాలరాజు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ భరత్ గౌడ్, కౌన్సిలర్ మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు బందారపు బిక్షపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

మోత్కూరు :మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన గుంటోజు ఉదయ్ (24) ఆదివారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... పాలడుగు గ్రామానికి చెందిన గుంటోజు నర్సింహాచారి, ఉమారాణి దంపతులకు ఉదయ్, సాయి ఇద్దరుకుమారులు. ఉదయ్ తండ్రినర్సింహాచారి మూడేళ్ల క్రితం మృతి చెందగా తల్లీకుమారులు బతుకుదెరువు కోసం హైదరాబాద్ వెళ్లారు. ఉదయ్ నాచారంలో కార్పెంటర్ గా పని చేస్తున్నాడు. కాగా ఉదయ్ తండ్రి తద్దినం, గ్రామంలో బోనాల పండుగ కావడంతో రెండు రోజుల క్రితం వారంతా పాలడుగు వచ్చారు.ఆదివారం గ్రామంలో బోనాల పండుగ కావడంతో తల్లి ఉమారాణి బోనం ఎత్తుకుని చిన్న కుమారుడు సాయిని తీసుకుని గుడి వద్దకు వెళ్లింది. ఇంటి వద్దే ఉన్న ఉదయ్ వారు వెళ్లిపోగానే ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యచేసుకున్నాడు.ఆత్మహత్యకు గల కారణాలు తెలియడం లేదు. మూడేళ్ల క్రితం భర్త మృతి చెందడం,ఇప్పుడు కొడుకు ఉదయ్ ఆత్మహత్య చేసుకోవడంతో తల్లి ఉమారాణి, తమ్ముడుసాయి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.మోత్కూరు పోలీసులు సంఘటనా స్థలాన్ని సందర్శించి శవాన్ని పోస్టుమార్టం కోసం రామన్నపేట ఏరియాస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ముళ్లకంచె ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణంలోని పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ముళ్లకంచె లేక ప్రమాదకరంగా పరిస్థితి నెలకొంది. పట్టణంలోని కొలనుపాక రోడ్డు వద్ద , శ్రీ కనకదుర్గ ఆలయం ముందు,శ్రీ రేణుక ఎల్లమ్మ టిఫిన్ సెంటర్ వద్ద, గెస్ట్ హౌస్ బాలరాజు హోటల్ ప్రక్కన, శ్రీనివాస సిమెంట్ దుకాణ సముదాయం వద్ద, పోచమ్మ ఆలయం వద్ద, బస్టాండ్ సమీపంలో, ఎముకల దావకాన వద్ద , నరసింహారెడ్డి ఇంటి ముందు, పట్టణంలో పలుచోట్ల ట్రాన్సార్మర్లకు ముళ్లకంచ ఏర్పాటు చేయాల్సి ఉంది. గతంలో రెడ్డిగూడెం వద్ద బీసీ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో విద్యుద్ఘాతంతో పాడి పశువులు మృత్యువాతపడ్డ సంఘటనలు ఉన్నాయి. వర్షాకాలం,ఇతర సమయాలలో ట్రాన్సార్మర్ల సమీపంలో అద మారిస్తే చాలు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. విద్యుత్తు ప్రమాదాల నివారణ కొరకు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉంది. ప్రమాదాల నివారణకోసంట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ములకంచ ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ముళ్లకంచె ఏర్పాటు చేయాలి

స్థానికుడు చంద్రమౌళి

పట్టణంలో పలుచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు వద్ద ముళ్ల కంచెను అధికారులు ఏర్పాటు చేయాలి. రానున్న రోజుల్లో వర్షాలు పడే నేపథ్యంలో, విద్యుత్తు అధికారులు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. ప్రజలకు విద్యుత్ నుండి భద్రత కల్పించాలి. విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు ప్రజలకు అవగాహన కల్పించాలి.

ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి

నవతెలంగాణ-ఆలేరురూరల్

మండలంలోని కొలనుపాక గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టం విజేందర్రెడ్డి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గంధమల్ల అశోక్, మండల అధ్యక్షులు కోన్ రాజు వెంకటేశ్వరరాజు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చాడ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ ,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్ ,వార్డు సభ్యులు అమృతం బాలరాజు, గౌండ్ల మఠం రాజశేఖర్, యూతు అధ్యక్షులు బండపల్లి మహేష్, ఉపాధ్యక్షులు నవీన్ ,సురేష్, సీనియర్ నాయకులు ఎదునూరి భాస్కర్ ,ఊటుకూరి సురేష్ ,కర్రె అజయ్, గాజుల దశరథ ,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక ఏరియాస్పత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు. ఏరియాస్పత్రిలో వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి డీసీసీ అధ్యక్షులు సంజీవరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ ,పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ , నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, దొనకొండ రాములు, నక్కల ఆదినారాయణ పాల్గొన్నారు



భువనగిరిలో...

ఆలేరు టౌన్ : ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత రత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి ఆ పార్టీ ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పోరళ్ల సతీష్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ , సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి, మల్లెల శ్రీకాంత్ , అంగడి ఆంజనేయులు, కర్రె అజయ్ , ఉట్కూరి సురేష్, పర్రె రమేష్ , కాసుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏలూరి రాంరెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొర్న నరేష్,మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ షర్ఫోద్దీన్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ సిరాజుద్దీన్ సీనియర్ నాయకులు పొన్నగాని నారాయణ గౌడ్,పొడిశెట్టి వెంకన్న,సూదగాని రామచంద్రయ్య,అత్తి సత్తయ్య,శ్రీపతి మధు,ఆవుల సాయికుమార్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,వాకిటి అనంత రెడ్డి,యుగంధర్ రెడ్డి,బడుగు సత్యనారాయణ,పబ్బు శ్రీనివాస్ గౌడ్,బత్తిని నాగేష్,పలుసం సతీష్,బేలెదే శ్రీనివాస్,సయ్యద్ బాబా,పంజల రమేష్ గౌడ్,అప్పిశెట్టి నరేంద్ర,పూసుకురి లింగస్వామి,కుందారపు శివ,గోలుసుల దుర్గ,తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో...

భూదాన్ పోచంపల్లి : రాజీవ్ గాంధీ జయంతిని పురపాలక కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు భారత లవ కుమార్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు మెరుగు శశికళ వేముల ఆనంద్ వేముల పాండు ముప్పిడి శ్రీనివాస్ జింకలకుమార్ సుధాకర్‌రెడ్డి చంద్రమౌళి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రాజాపేట: రాజపేట మండల కేంద్రంలో ఇందిరా గాంధీ విగ్రహం ప్రాంగణం వద్ద భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు అరటిపండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్రోళ్ల బాబు, ఐరేని నవీన్ కుమార్, అంకతి రమేష్, బొమ్మగాని నరసింహులు, పోలోజు విజయలక్ష్మి, చంద్రమౌళి, పెద్దోళ్ల మల్ల య్య, శ్రీరాముల ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : రాజీవ్‌గాంధీ 79వ జయంతి వేడుకలను ఆదివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో కాంగ్రెస్‌పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పందుల రాజేశ్, కేతరాజు అచ్చయ్య, పెద్దగోని రమేశ్‌గౌడ్, ఎమ్‌డి.ఖయ్యూమ్, నల్ల నర్సింహా, దొనకొండ కృష్ణ, ఎర్రగోని లింగస్వామి, ఎమ్‌డి.అజాజ్‌పాషా, మల్లేశ్,యాదయ్య పాల్గొన్నారు.

మోత్కూరు:మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, గుండు శ్రీను, పల్లపు సమ్మయ్య, ఆలకుంట్ల రాజు, శ్రీరామ్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా డయాలసిస్ సేవలు

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, నియోజకవర్గ శాసన సభ్యురాలు, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , సొంత నిధులపుతోపాటు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ సేవలు విజయవంతంగా కోన సాగుతున్నాయి. మానవసేవ చేయడం ద్వారా మాధవ సేవ చేసినట్టే అవుతుందని సునీత మహేందర్ రెడ్డి అంటుంటారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఏర్పాటుచేసిన డయాలసిస్ సెంటర్ తో యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా, ఇతర ప్రాంతాల వారు ఎంతోమంది చికిత్స పొందుతున్నారు. డయాలసిస్ వ్యాధిగ్రస్తులు వైద్యం కోసం నిత్యం నియోజకవర్గంలోని పలు మండలాల్లోని, పలు ప్రాంతాల నుండి హైదరాబాదుకు వెళ్లి వస్తున్నారని , ఆర్థికంగా నెలలో 20వేల రూపాయల నుండి 50 వేల రూపాయలు అవుతుందని, వ్యాయా ప్రయాసలకోర్చి చికిత్స కోసం వెళ్లాల్సి వస్తుందని పట్టణంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశారు. సెంటర్ ప్రారంభం నుండి ప్రత్యేక దృష్టి సారిస్తూ వీలు దొరికినప్పుడల్లా డయాలసిస్ సెంటర్లో ఉన్న పేషెంట్లను పేరుతో పిలిచి పలకరిస్తారు గొంగిడి సునీత. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఫ్లోరిన్ వాటర్ కారణంగా డయాలసిస్ బాధితులు ఎంతోమంది ఉన్నారు. ప్రపంచంలోనే ఎక్కడలేని విధంగా అంగవైకల్యం చెందినవారు వున్నసంగతి చరిత్ర పూటల్లోకెక్కిన సంగతి తెలిసిందే. కలుషిత నీరు కారణంగా మానవ కిడ్నీలో రాళ్లు ఏర్పడతాయని ఎందరో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డయాలసిస్ బారిన పడి ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్న వారున్నారు. గతంలో పేద ,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన డయాలసిస్ పేషెంట్లు చికిత్స కోసం హైదరాబాద్ వెళ్లి వస్తే వేల రూపాయలు ఖర్చుయ్యేవి. విషయాన్ని చిన్నతనం నుండి పరిశీలించుకుంటూ పరిస్థితులను తన కుటుంబంలోనూ ఎదుర్కొంటూ వచ్చింది గొంగిడి సునీత. అందుకు కారణం తన తండ్రి సైతం డయాలసిస్ పేషెంట్ కావడంతో ఆ వ్యాధి మానసికంగా ఆమెను కలత చెందేలా చేసింది యాదాద్రి భువనగిరి జిల్లాలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోరుతూ అప్పుడు జరుగుతున్న శాసనసభ సమావేశాల్లోనూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తన ఆవేదన వ్యక్తం చేస్తూ డయాలసిస్ వ్యాధిగ్రస్తులు పడుతున్న అవస్థలను కంటతడి పెడుతూ నిండు సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇతర సభ్యులకు గోడును వినిపించారు. అప్పుడు ఆ వార్త వివిధ పత్రికల్లో ,ఛానల్లో తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ వీక్షించారు. అదేరోజు అర్ధరాత్రి ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన డయాలసిస్ వ్యాధిగ్రస్తుడైన అరుణ్ కుమార్ రెడ్డి ఫోన్ చేసి సునీత మేడం నేను ఈరోజు జరిగిన శాసనసభ సమావేశాలు టెలివిజన్లో వీక్షించాను. జిల్లాలోని డయాలసిస్ వ్యాధిగ్రస్తుల కోసం నియోజకవర్గ కేంద్రంలో డయాలసిస్ ఏర్పాటు చేయాలన్న మీ ప్రయత్నానికి నా ధన్యవాదాలు చెబుతున్నానని, ఈ వ్యాధితో తనకు బతకాలని లేదని కుటుంబానికి తను భారంగా మారానని ఆవేదన చెందుతూ గొంగిడి సునీతకు ఫోన్లో తన ఆవేదన వెలగక్కారు. ఈ పరిణామంలో తన తండ్రి డయాలసిస్ పేషెంట్గా బాధపడ్డాడని తన చిన్నతనంలో అనంతపురంలోని శ్రీ సత్య సాయి బాబా ఆసుపత్రి వద్ద చికిత్స పొందిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆలేరు నియోజకవర్గం లోని డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కొరకు ముఖ్యమంత్రి కేసీఆర్ , అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ లకి శాసనసభలో సమస్యను వివరించారు. ప్రభుత్వం తరపున డయాలసిస్ ఎంటర్ ఏర్పాటుకు సమయం పడుతుందని గ్రహించి ఎలాగైనా నియోజకవర్గం కేంద్రంలోని డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని సంకల్పాన్ని గొంగిడి సునీత ఏర్పరచుకుంది. హైదరాబాద్ నిమ్స్ తో పాటు ఇతర ప్రైవేట్ ఆస్పత్రులను చికిత్స తీరును పరిశీలించారు.ఇదే క్రమంలో హైదరాబాదులోని మహావీర్ జాయిన్ ట్రస్ట్ వారి ఆస్పత్రిని సందర్శించారు. డయాలసిస్ సెంటర్ ఏర్పాటు కోరుతూ తమ సహకారాన్ని అందించలని ట్రస్టు సభ్యులను కోరింది. కానీ అందుకు వారు ముందుగా సంసిద్ధత వ్యక్తం చేయలేదు. హైదరాబాద్ నుండి కొలనుపాక జైన దేవాలయానికి వచ్చే ఒక డైరెక్టర్ కి పరిస్థితి వివరించింది. యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ఉన్న డయాలసిస్ పేషెంట్లు పడుతున్న అవస్థలను వారి దృష్టికి తీసుకువెళ్లింది. ఎట్టకేలకు డయాలసిస్ సెంటర్ ని, నియోజకవర్గ కేంద్రం లోని ప్రభుత్వం ఆసుపత్రి వద్ద, భవనాన్ని నిర్మించి ఇస్తామని వైద్యం అందించాలని వారిని కోరింది. హైదరాబాద్ మహావీర్ ఆస్పత్రి వారి సహకారంతో వారి సూచనల మేరకు నియోజకవర్గ కేంద్రంలో భవనం నిర్మించి డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేశారు.వైద్యం అందించే బృందాన్ని ఎంపిక చేసుకుంది.ఇంకేముంది అనుకున్నా కళ నెరవేరినందుకు సంతోషంగా డయాలసిస్ సెంటర్లో చికిత్స కోసం అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకున్నారు ఎమ్మెల్యే సునీత. విద్యుత్తు సమస్య తలెత్తకుండా ప్రత్యేకంగా డయాలసిస్ సెంటర్ వద్ద ట్రాన్సార్మర్ ఏర్పాటు చేశారు. ఇదే క్రమంలో ఆ తర్వాత జరిగిన శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ను ఒప్పించి డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక పింఛన్లు ఇచ్చేలాగా కృషి చేశారు. డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు స్వయంగా ఇటీవల ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో డయాలసిన్ సెంటర్ వద్ద పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశారు. డయాలసిస్ వ్యాధిగ్రస్తులు ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.



రూ.10వేల విరాళం అందజేత

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి మండలం తుక్కాపురం గ్రామంలోని శ్రీ బుగ్గ పోచమ్మ దశపతి రాజుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఆలయ కమిటీకి రూ.10000విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు జక్కుల ఉప్పలయ్య యాదవ్, రాసాల వెంకటేష్, ఏడుమేకల మహేష్ యాదవ్, వల్లపు పర్వతాలు, రాసాల కొండల్, ముంత గణేష్, ముంత రాజు, ఏడుమేకల దుర్గాప్రసాద పాల్గొన్నారు.

చేనేత వస్త్రాల పరిశీలన

నవ తెలంగాణ- భూదాన్ పోచంపల్లి

చేనేత వస్త్రాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయని పోచంపల్లి చేనేత వస్త్రాలు ప్రపంచంలో మంచి గుర్తింపు తీసుకురావడం కార్మికుల నైపుణ్యం ఎంతో గొప్పదని సీఈవో అరవింద్ హెచ్ఓడి సోనీ కొనియాడారు. ఆదివారం యూఆర్ఎక్స్ యూనివర్సిటీ డిప్లొమా 20 మంది ఫ్యాషన్ డిజైన్ విద్యార్థులు విజిట్ లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాలను పరిశీలించారు. చేనేత మగ్గంపై నేస్తున్న చేనేత వస్త్రాలను రంగుల అద్దకాలు వార్పు వాసు యంత్రాలు పరిశీలించారు.చేనేత కార్మికుల గృహాలను, షాపులను టూరిజం పార్క్ సందర్శించారు.

వేలాది మంది కళాకారులను తీర్చిదిద్దిన కళాసారధి అంజన్న

కళాసారథి అంజన్న యాదిలో ప్రజానాట్యమండలి ఆటా-పాట

నవతెలంగాణ- రామన్నపేట



కారుపోతుల అంజన్న వేలాది మంది కళాకారులను తీర్చిదిద్దిన కళాసారధి అని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. ప్రజా కళాకారుడు, ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షులు కారుపోతుల అంజన్న 28వ వర్ధంతిని స్థానిక సీపీఐ(ఎం) మండల కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కళాకారుల ఆటా-పాట నిర్వహించి, ఘనంగా నివాళులర్పించారు. కందుల హనుమంతు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అక్షరాస్యత ఉద్యమంతో అనేక గ్రామాల్లో కళారూపాల ద్వారా ప్రజలను అక్షరాస్యులుగా మార్చి కళాకారులను తయారు చేసిన గొప్ప కళాకారుడన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, మండల అధ్యక్ష,కార్యదర్శులు నకిరేకంటి సురేష్, గంటెపాక శ్రీకృష్ణ, నాయకులు పండుగ రాజమల్లు, వేముల సైదులు, మజ్జూరి సాయి, అశ్విని, తుర్కపల్లి నరేష్, పృధ్వి, పుట్టల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వెంకట్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ -ఆలేరు రూరల్

భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదివారం బచ్చన్నపేటకు వెళ్తున్న సందర్భంగా మండలంలోని కొలనుపాక గ్రామంలో ఎంపీపీ గంగ మల్ల అశోక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ సమీపంలో ఉన్న పెద్దవాగుపై ఐ లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం పనులు మొదలుపెట్టాలని వినతి పత్రం అందజేశారు. .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ వీర మల్లయ్య, అమృతం బాలరాజు ,యూత్ అధ్యక్షులు మహేష్, నాయకులు నవీన్ ,అశోక్ ,చరణ్ ,కార్తీక్ ,నవీన్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవ తెలంగాణ- రామన్నపేట

కారు, లారీ ఢీకొన్న సంఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని భోగారం గ్రామ సమీపంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి నుండి నల్లగొండ వైపుకు వెళుతున్న కారును నల్గొండ నుండి భువనగిరి వైపుకు రాజస్థాన్ కు చెందిన లారీ ఢీకొనడంతో కారులోని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై లక్ష్మయ్య సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని తీవ్రంగా గాయాల పాలైన ప్రవీణును నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రికి అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. ప్రవీణ్ బంధువు బాలాజీ ఇచ్చిన ఫిర్యాదు మనకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఓబీసీ సెల్ జిల్లా సెక్రెటరీగా జగతయ్య

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన చీర బోయిన జగతయ్య జిల్లా ఓబీసీ సెల్ సెక్రెటరీగా ఎన్నికయ్యారు. ఆదివారం ఎంపీపీ గంగ మల్ల అశోక్ వారికి నియామక పత్రం అందజేశారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు విజేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి చాడ రాజు ,వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ ,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్ ,వార్డు సభ్యులు అమృతం బాలరాజు, రాజశేఖర్ యూత్ అధ్యక్షులు మహేష్ ,ఉపాధ్యక్షులు నవీన్, నాయకులు సురేష్ ,యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-గుండాల

మండల కేంద్రంలోని హైమావతి ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాల 2009-2010 వ సంవత్సర పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని,పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు.అనంతరం ఉపాధ్యాయులను శాలువాలు,మెమొంటోలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎం ఆలేటి సంజీవరెడ్డి ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి,నరేందర్,వెంకన్న,రమేష్,బాలరాజు,రామ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రమేష్,కరుణ,చంద్రకళ,స్వర్ణలత మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ హయాంలోనే దేశ అభివృద్ధి

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాజీవ్ గాంధీ హయాంలోనే దేశ అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీని అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా రాజీవ్ భవన్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రాజీవ్ చౌక్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడపైన అర్జున్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, నాయకులు రమేష్ నాయక్, ,బల్గురి శ్రీనివాస్, ముళ్ల గిరి కాంతయ్య, ఉబ్బపల్లి, బంటు వీటి, మస్తాన్, లింగయ్య , నానక్ సింగ్, నాగరాజు,షాహిమ్, సతీష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఆదివారం త్రిపురారం మండల కేంద్రంలో నిర్వహించారు. అనంతరం ఆయన ఫొటోకు పూలమాలలు వేసి జై కాంగ్రెస్ అని తెలంగాణాలో రాబోయెది కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రావడం కాయమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మూడిమల్ల బుచ్చిరెడ్డి, ధనవత్ భాస్కర్ నాయక్, అనుముల శ్రీనివాసరెడ్డి, బిట్టు రవికుమార్, శిరసవాడ బాలకృష్ణ, ఆవిరెండ్ల వీరయ్య, కిషన్‌నాయక్, గోవింధు, మట్టయ్య, పిబి.రవి తదితతులు పాల్గొన్నారు.

తిరుమలగిరి సాగర్ : మండల కేంద్రం మెయిన్ సెంటర్ లో మండల యువజన కాంగ్రెస్ కమిటీ ఆధ్యర్వంలో దివంగత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 79 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుముల అంజి, మండల యువజన నాయకులు బొమ్ము సాయి నాయుడు, ధరావత్ హరినాయక్, రమావత్ రాజు సూరి, సపావత్ అనిల్ చౌవాన్, మేరావత్ నాగేందర్‌నాయక్, మేగావత్ హనుమంతు నాయక్, ఇస్లావత్ కృష్ణ నాయక్, సురేష్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఆదివారం మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముద్దం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు రాజీవ్ గాంధీ విగ్రహనికి పూలమాల వేసి, నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి కొట్టం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెన్నమనేని సుధాకర్ రావు, మండల్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ నజీర్,జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇబ్రహీం,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి , నాయకులు బొబ్బల నరసింహ రెడ్డి, కౌన్సిలర్ దైద స్వప్న, నాయకులు నకిరేకంటి మంగమ్మ, దేవిక, దీకొండ ధనమ్మ మహమ్మద్ సర్వర్ మియా, బీరవోలు, ఉపేందర్‌రెడ్డి, ఎండీ.యూసుఫ్, అబ్దుల్ మజీద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు హాజరై రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిసోజు నరేష్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు ధరావత్ జుమీలాల్,ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, జిల్లా కార్యదర్శి గంటా అమరేందర్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ మొహమ్మద్ హఫీజ్, మున్సిపల్ కౌన్సిలర్ గుగులోతు భాస్కర్, సహకార బ్యాంకు డైరెక్టర్ రంజాన్, సర్పంచ్ రామోజీ, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధూపాటి మల్లయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నబోయిన మల్లయ్య, గుగులోతు రాములు నాయక్, మామిడాల గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి లింగయ్య, తాటిపాముల గ్రామ శాఖ అధ్యక్షులు నాయని కృష్ణ, తొండ గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్లమ్మ నాగరాజు, వెలిశాల గ్రామ శాఖ అధ్యక్షులు ధూపటి అశోక్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల: పట్టణంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొణతం చిన్నవెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా నేరేడుచర్ల పీఏసీఎస్ దేవలపల్లి శంకరాచారి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు.ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, నాయకులు నూకల వెంకట్‌రెడ్డి, పాండునాయక్, జంగిల్ వెంకటేశ్వర్లు, ఖాదర్‌ఖాన్, గజ్జల కోటేశ్వరరావు,బారీ సోమయ్య, కొప్పుల శ్రీను, శ్రీరాములు, జాని, మచ్చ వెంకన్న, మట్టయ్య,సతీష్,వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 79వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విటి కాలనీలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహంకు పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గుమ్మల మోహన్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో జూకురి రమేష్,గాలి నాగరాజు,దాసరి గిరి, ఖలీల్,మహమ్మద్ అఫ్జల్ ఖాన్,మధు, కత్తుల కోటి, నాగేశ్వర్ రావు, నాంపల్లి నర్సింమ, పాశం నరేష్‌రెడ్డి, జంజీరాల గిరి, ఖాసీరామ్, జూలకంటి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ ఇంట్లో చోరీ

నవ తెలంగాణ -రామన్నపేట

మాజీ జడ్పిటిసి నోముల పద్మ మారయ్య ఇంట్లో దొంగలు పడి సొత్తు చోరీ చేసిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపినవరాల ప్రకారం మండల కేంద్రంలో నివాసం ఉంటున్న మాజీ జడ్పిటిసి నోముల పద్మమారయ్య ఆరోగ్య పరీక్షలు నిమిత్తం శుక్రవారం ఇంటికి తాళం వేసి హైదరాబాద్ కు వెళ్లారు. శనివారం రాత్రి గుర్తుతెలియని దొంగలు తాళం పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి 20 తులాల వెండి, తులం బంగారం, 20వేల రూపాయల నగదు దోచుకెళ్లారు. వారి కుమారుడు శివకుమార్ ఇచ్చిన ఫిర్యాదున్నరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై లక్ష్మయ్య తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై

దొంగతనాల సంఘటనలు చోటు చేసుకుంటుందన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్థానిక ఎస్సై లక్ష్మయ్య ఈ సందర్భంగా సూచించారు. ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లాల్సిన పరిస్థితి వస్తే విలువైన వస్తువులు ఇంట్లో పెట్టరాదని, వెంట తీసుకెళ్లాలని, బ్యాంకు లాకర్లో ఉంచాలని, పోలీసులకు కూడా సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

బోనాల వేడుకలు

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి

మండల పరిధిలోని వంక మామిడి గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తులు బోనాలతో ఊరేగింపుగా డప్పు వాయిద్యాలతొ నృత్యాలతో బయలుదేరి అమ్మవారికి బోనాలను సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడిగె శంకరయ్య గౌడ్ ఎంపీటీసీ బత్తుల మాధవి శ్రీశైలం గ్రామ పెద్దలు సుర్వి సత్యనారాయణ బొడిగె మల్లయ్య సుర్వి శివ వాకిటి పద్మా రెడ్డి ,తీగల రాజిరెడ్డి వెంకట్ రెడ్డి చెక్క వెంకటేశం ,జింక జంగయ్య తదితరులు పాల్గొన్నారు .

29 తులాల బంగారం అపహరణ

నవతెలంగాణ-కోదాడరూరల్

29 తులాల బంగారు నగలు దొంగలించిన సంఘటన పట్టణంలోని గోపిరెడ్డినగర్‌లో ఓ ఇంట్లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని గోపిరెడ్డి నగర్ లోని మున్సిపల్ ఏఈ కోట్ల చంద్రశేఖర్ తండ్రి రాజారావు కుటుంబ సభ్యులతో బయటికెళ్ళి మళ్లీ తిరిగి శనివారం రాత్రి 11 గంటలకు ఇంటికి రాగా ఈమధ్య వ్యవధిలో గుర్తు తెలియని దొంగలు ఇంట్లో కీ ప్రవేశించి మెయిన్ డోర్ బలవంతంగా తెరిచి ఇంట్లో బీరువాలో దాచుకున్న సుమారు 29 తులాలు బంగారు అభరణాలు దొంగిలించుకుని పోయినారు. కోట్ల చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు పట్టణ సిఐ రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని సూర్యాపేట క్లూస్ టీం పరిశీలించి ఆధారాలు సేకరించారు.

108లో ఈఎంటీ ఉద్యోగావకాశం

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు 108 వాహనంలో ఈఎంటీ ఉద్యోగం ఖాళీగా ఉందని, అర్హులైన అభ్యర్థులు దరఖాస్తుచేసుకోవాలని జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈఎంటీగా పని చేసేందుకు సైన్స్ గ్రూపులో డిగ్రీ, బీఎస్సీ, ఎస్ఎస్సీ పూర్తి చేసి ఏఎన్ఎం, ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేసిన వారు అర్హులని, 30 ఏళ్లలోపు ఉన్న అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 22న భువనగిరి జిల్లా ఆస్పత్రి 108 కార్యాలయంలో ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కోరారు.వివరాలకు 9985226582, 8008935522 లో సంప్రదించాలన్నారు.

ముత్యాలమ్మబోనాలు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోనీ అక్కంపల్లి మదిర సాయిరెడ్డి గూడెంలో ఆదివారం గ్రామంలోని మహిళలు శ్రీ ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.